మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
శనివారం
31 అక్టోబర్ 2026
పేజీలు : 6
@mvaartanews
www.mivaartanews.com

మియాపూర్ భూముల విజయం.





- ముమ్మాటికీ ముఖ్యమంత్రి కృషి ఫలితమే.
- అప్పటి ఎంపీ, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి కృషితో రూ.35 వేలకోట్లకు పైగా విలువచేసే 550 ఎకరాలు రాష్ట్ర ప్రభుత్వానికి దక్కాయి.

ఏదులాపురం ఖమ్మం అక్టోబర్ 30 మీ వార్త ప్రతినిధి:

హైదరాబాద్ మియాపూర్ లో గల సర్వే నంబర్ 100, 101 లలో ఉన్న 550 ఎకరాల భూమి రాష్ట్ర ప్రభుత్వానిదేనని సుప్రీంకోర్టు తీర్పునివ్వడం పట్ల రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ.. ఈ భూములు దక్కడం లో ముఖ్యమంత్రి కృషి ఎంతో ఉందని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పివిఆర్ గార్డెన్స్ లో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 176 మంది లబ్ధిదారులకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి పొంగులేటి ప్రసంగిస్తూ ఆనాటి బీఆర్ ఎస్ దొరల పాలనలో నమస్తే తెలంగాణ ఎండీ దామోదర్ కు, అలాగే బెంజ్ కారును గిఫ్ట్ ఇచ్చిన మరో రియల్ ఎస్టేట్ వ్యాపారికి ఈ భూములు కట్టబెట్ట జూశారని విమర్శించారు. అప్పటి పార్లమెంట్ సభ్యులు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ భూములను కాపాడేందుకు ఎంతో పోరాటం చేశారని, సీఎం అయ్యాక సుప్రీంకోర్టులో దావా వేసి ప్రభుత్వం తరపున న్యాయవాదులను నియమించి ఈరోజు మియాపూర్ లోని 550 ఎకరాలు రాష్ట్ర ప్రభుత్వానికి దక్కేలా చూడటంలో ముమ్మాటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి ఉందని అన్నారు. ప్రజా పాలనలో దీనిని తమ నైతిక బాధ్యతగా భావిస్తున్నట్లు వెల్లడించారు.ఓడిపోయాక పేదోళ్లు గుర్తొస్తున్నారా కాళేశ్వరం పేరిట కూలేశ్వరం కట్టి లక్ష కోట్లు దోచుకున్న దొరలకు అప్పుడు పేదలు గుర్తు రాలేదని దోచుకున్న సొమ్ములో కొంతైనా కేటాయిస్తే ఈరోజు గ్రామాల్లో గుడిసెలు ఉండేవి కాదని మంత్రి పొంగులేటి విమర్శించారు. ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు. పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది లక్షల ఇందిరమ్మ ఇళ్ల కోసం రెండు విడతల్లో రూ.40,000 కోట్లు కేటాయించామని, అర్హులైన ప్రజలందరికీ ఇళ్లు కేటాయించేందుకు అవసరమైతే మూడు, నాలుగో విడతల్లో కూడా గృహాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కాంగ్రెస్ పార్టీ ఏదులాపురం మున్సిపాలిటీ అధ్యక్షులు భానోత్ కిషోర్ నాయక్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఏదులాపురాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం.

- ఇంకా మౌలిక సదుపాయాలకు మరో రూ.100 కోట్లను కేటాయించేందుకు కృషి.

- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి.





ఏదులాపురం ఖమ్మం అక్టోబర్ 30 మీ వార్త ప్రతినిధి:

పాలేరు నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికతో కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఈ మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డు సింగరేణి కాలనీలో రూ. 4.96 కోట్లతో అంతర్గత సిసి రోడ్లు, 8వ వార్డు లోని కోట నారాయణపురం నుంచి కోదాడ రోడ్డును కలుపుతూ నిర్మించే ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర.టిఎస్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, ఏదులాపురం మున్సిపల్ చైర్పర్సన్ పోకబత్తిని అనిత లతో కలిసి మాట్లాడుతూ ఏదులాపురం మున్సిపాలిటీలో ఇప్పటి వరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు రూ. 100 కోట్లకు పైగా కేటాయించామని, ఇంకా మౌలిక సదుపాయాల కోసం రూ.100 కోట్లను కేటాయించేందుకు కృషి చేస్తానని అన్నారు.అర్హులైన పేదల కోసం నాలుగో విడత కూడా ఇందిరమ్మ ఇళ్లిస్తాం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఒక్కో ఇంటికి రూ. 5లక్షలు కేటాయిస్తున్నామని, ఇప్పటి వరకు రాష్ట్రంలో 8 లక్షల ఇందిరమ్మ ఇళ్లకు రూ. 40 వేల కోట్లను కేటాయించామని అన్నారు. హైదరాబాద్ లోని పేదల కోసం వారు పనిచేస్తున్న ప్రాంతంలోనే లక్ష ఇళ్లను కేటాయిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో ఇంకా అర్హులైన పేదలు ఉంటే మూడు, నాలుగో విడతల్లో సైతం ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తామని అభయమిచ్చారు. ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇతర సంక్షేమ పథకాల్లో రాజకీయాలకతీతంగా అర్హులకు ప్రాధాన్యమిస్తున్నామని వివరించారు. ఈకార్యక్రమంలో ఏదులాపురం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ప్రెసిడెంట్ బానోత్ కిషోర్ నాయక్, పలువురు కౌన్సిలర్లు, డివిజన్ ప్రెసిడెంట్లు, నాయకులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా మంత్రి పొంగులేటి.

- మంగళగూడెంలో ముగ్గురిని కోల్పోయిన కుటుంబానికి ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అధికారులకు ఆదేశం.

ఖమ్మం రూరల్ అక్టోబర్ 30 మీ వార్త ప్రతినిధి:

ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ, బాధితులకు భరోసా కల్పించేందుకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముందుంటున్నారు. ఈ క్రమంలో ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. సర్పంచ్‌కు పరామర్శ జాన్ బాత్ తండా సర్పంచ్ భీమా నాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ముగ్గురిని కోల్పోయిన కుటుంబానికి భరోసా మంగళగూడెం గ్రామానికి చెందిన ఒకే కుటుంబంలోని మోటం మణియమ్మ, మోటం కీర్తన, కావ్య ఇటీవల ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతిచెందారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోవడంతో తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను మంత్రి పొంగులేటి పరామర్శించారు. వారి దీనస్థితిని చూసి చలించిన ఆయన బాధిత కుటుంబానికి గ్రామంలో ఇంటి స్థలం కేటాయించడంతోపాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మించి ఇవ్వాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. కష్టకాలంలో మంత్రి చూపిన చొరవపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.గోళ్లపాడు గ్రామానికి చెందిన పరికిపల్లి భద్రమ్మ అనే వృద్ధురాలు మృతిచెందడంతో ఆమె నివాసానికి వెళ్లిన మంత్రి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు తోట వీరభద్రం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు వీరెల్లి అప్పారావు, కొప్పుల చంద్రశేఖర్, పలువురు సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.





ఓట్ బచావో- దేశ్ బచావో
నిరసన ర్యాలీ కి బయలు దేరిన బస్సు.
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.





ఖమ్మం అక్టోబర్ 30 మీ వార్త ప్రతినిధి: నవంబర్ 01 వ తేదీన ఓట్ బచావో దేశ్ బచావో నిరసన ర్యాలీ కి జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి డిల్లీ బయలు దేరిన బస్ కు జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్, ఖమ్మం అర్బన్ జిల్లా కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బానోత్ బాలాజీ నాయక్,జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, సాధు రమేష్ రెడ్డి తదితర నాయకులు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో డిల్లీ లో 01 వ తేదీన ఓట్ బచావో దేశ్ బచావో నిరసన ర్యాలీ కి బస్సు లో బయలు దేరిన బ్లాక్ మండల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, కిలారు అనిల్, బలుసు లక్ష్మీ, మూడుముంతల గంగరాజు యాదవ్, ఆసిఫ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

లో కాస్ట్ నో కాస్ట్ పరికరాలతో ప్రయోగాలు.
- జెవివి ఆధ్వర్యంలో సైన్స్ ఉపాధ్యాయులకు విజ్ఞాన శాస్త్రం బోధన.





ఖమ్మం అక్టోబర్ 30 మీ వార్త ప్రతినిధి:

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లాలో 2024 డిఎస్సీ ద్వారా నియమించబడిన విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులకు రిక్కా బజార్ ఉన్నత పాఠశాలలో కాస్ట్ నో కాస్ట్ పరికరాలతో ప్రయోగాలను నిర్వహించి ఉపాధ్యాయులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సైన్స్ బోధన విద్యార్థి కేంద్రంగా సైన్స్ బోధన చేయాలన్నారు. విద్యార్థులు ప్రయోగాలు చేస్తూ నేర్చుకోవడం వల్ల విజ్ఞాన శాస్త్రం పట్ల ఆసక్తి, శాస్త్రీయ దృక్పథం పెరుగుతుందన్నారు. దీని కోసం జన విజ్ఞాన వేదిక గత 38 సంవత్సరాలుగా లో కాస్ట్ నో కాస్ట్ మెటీరియల్ తో అనేక బాలోత్సవాలు బాలమేళాలు నిర్వహించిందన్నారు. అనంతరం ఉపాధ్యాయులకు కెవికె శర్మ, కె.రామారావు, బి.హనుమ, ఇ.వెంకటేశ్వర్లు రిసోర్స్ పర్సన్లగా ప్రయోగాలను చేసి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమానికి సీఎంఓ ప్రవీణ్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి ఆర్. శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.శాంత, మాధవరావు, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ఎస్వీ రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేందర్, మోహన్, సూర్యనారాయణ, శ్రీరాములు, పి.రామకృష్ణ, టి.రామకృష్ణ, రాఘవయ్య, డాన్ బాస్కో తదితరులు పాల్గొన్నారు.

అతిగా ఫోన్ మాట్లాడుతోందని
బిడ్డను గొంతుపిసికి చంపిన తల్లి

బిడ్డ అతిగా ఫోన్ మాట్లాడుతోందని, తాను చెప్పిన మాట వినడం లేదని ఓ తల్లి ఆమెను దారుణంగా గొంతుపిసికి చంపేసింది. ఈ ఘటన షాద్‌నగర్ ఏరియాలోగల కొత్తూరు మున్సిపాలిటీలో చోటుచేసుకుంది. షాద్‌నగర్ డీసీపీ శిరీష వెల్లడించిన వివరాల ప్రకారం.. మున్సిపాలిటీలోని హనుమాన్ కాలనీలో నివాసం ఉండే ఆటోడ్రైవర్ ముయ్యడి రాజు, విజయలక్ష్మి దంపతులకు ముగ్గురు కుమార్తెలు. పెద్ద కుమార్తె సువర్చల (14) స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. ముయ్యడి రాజు భార్య కల్లుకు బానిసైంది. ఈ క్రమంలో కల్లు తాగవద్దన్న కుమార్తె సువర్చలతో నిత్యం గొడవ పడేది. ఈ నెల 27న సాయంత్రం మరోమారు వీరి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో ఆగ్రహంతో ఊగిపోయిన తల్లి కుమార్తెను గొంతుపిసికి చంపేసింది. అనంతరం ఈ హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు బాలిక మెడకు చీర చుట్టింది. తర్వాత భర్తకు ఫోన్ చేసి రప్పించింది.

ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన సేవాభావం.. 40 మంది విద్యార్థులకు నూతన దుస్తుల పంపిణీ.

- పదవీ విరమణకు ముందు విద్యార్థులకు మధుర జ్ఞాపిక.. చింతా రామ్మోహన్‌రావు.



చర్ల అక్టోబర్ 30 మీ వార్త ప్రతినిధి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని రాళ్లగూడెం ఎంపీ యుపిఎస్ పాఠశాలలో సోషల్ స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న చింతా రామ్మోహన్ రావు ఈ నెల 31న పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా తాను ఇంతకాలం పాఠశాలలో పాఠాలు బోధించిన సుమారు 40 మంది విద్యార్థిని విద్యార్థులకు నూతన దుస్తులను అందించి విద్యార్థుల పట్ల తనకున్న ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి పరిటాల వెంకటరమణ సర్పంచ్ కాపుల శారద ఏఏపిసి చైర్మన్ రమాదేవి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అనంతరం తన తోటి ఉపాధ్యాయులైన హెచ్ఎం ఊయిక బాలకృష్ణ, శ్రీధర్, దేశ వీర్రాజు, సోంది భద్రయ్య, కాకా జయలక్ష్మి, గ్రామ పెద్దలు కోరం వీరన్న, కోరం శ్రీను, కోరం నాగేంద్ర, కోరం సాంబయ్య, కోరం సూర్య, నారాయణ, కనితి వీరన్న, మడకం భాస్కర్, వలసయ్య, ఏలూరి బాబురావు లకు శాలువాలతో ఘన సన్మానం చేశారు.

కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబర్రావు పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు.

సత్తుపల్లి అక్టోబర్ 30 మీ వార్త అర్ సి:



సత్తుపల్లి సింగరేణి సంస్థ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబర్రావు పదవీ విరమణ కార్యక్రమంలో సత్తుపల్లి ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు పాల్గొని ఆయనకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ.. ఐఎన్‌టీయూసీ యూనియన్‌లో పీతాంబర్రావు చేసిన సేవలు, కార్మికుల సంక్షేమం కోసం చేసిన కృషి ఎంతో విలువైనవని కొనియాడారు. ఆయన తన సౌమ్యమైన స్వభావం, మితభాషిత్వం, అందరితో ఆత్మీయంగా మెలిగే తీరుతో కార్మికుల మన్ననలు, అధికారుల గౌరవాన్ని పొందారని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఉద్యోగ బాధ్యతల నుంచి విరమణ పొందినప్పటికీ, ఆయన అనుభవాన్ని, సేవాభావాన్ని కార్మికుల సంక్షేమం కోసం కొనసాగిస్తూ అందరికీ మార్గదర్శకంగా నిలవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, వివిధ ఏరియాలకు చెందిన సీనియర్ నాయకులు, వైస్ ప్రెసిడెంట్లు, ఫిట్ సెక్రటరీలు, సత్తుపల్లి ఏరియా బ్రాంచ్ సెక్రటరీ మురళీకృష్ణ, ఇక్బాల్, ఫిట్ సెక్రటరీ నాగేష్, ఐ.వి. రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విలువచేసే గేదె మృతి.
విద్యుత్ షాక్ తో లక్ష విలువ చేసే గేదె మృతి.



కారేపల్లి, అక్టోబర్ 30 మీ వార్త ప్రతినిధి: సింగరేణి మండలం తొడితలగూడెం గ్రామంలో శుక్రవారం రైతు జక్కుల సర్వేశ్వరరావు లక్ష విలువచేసే గేదె కరెంటు వైరు కాళ్లకు,మెడకు చుట్టుకుని షాక్ తో మృతి చెందింది. రైతు తన ఇంట్లో షెడ్ లో పాడి గేదెను కట్టేసి వ్యవసాయ పని నిమిత్తం వెళ్లారు. షెడ్డులోని మీటర్ కు కరెంటు స్తంభం నుంచి వచ్చే కలెక్షన్ వైరుకు సపోర్ట్ గా మధ్యలో కర్ర పెట్టారు, ఆ కర్ర భూమి లెవల్లో చెదలు పట్టి గేదె తగలగానే కింద పడిపోవడంతో విద్యుత్ షాక్ తో పాడి గేదే మృతి చెందినది. దాని విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని రైతు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న కరెంటు సిబ్బంది, వెటర్నరీ డాక్టర్ వచ్చి పరిశీలించి వివరాలు నమోదు చేసుకొని వెళ్లారు. స్థానిక నాయకులు మాజీ ఎంపీటీసీ పెద్దబోయిన ఉమాశంకర్, బానోత్ కుమార్, పెరుగు రామకృష్ణ తదితరులు పరామర్శించి రైతును ఓదార్చారు.

అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి.

- ఓటు నమోదుకు నవంబర్ 6 చివరి తేదీ.

- కాంగ్రెస్ నాయకులు గుడిపూడి



కారేపల్లి అక్టోబర్ 30 మీ వార్త ప్రతినిధి: ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలోని సింగరేణి మండలానికి చెందిన అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులుగుడిపూడి తిరుమల రావు పిలుపునిచ్చారు. కారేపల్లి లో శు క్రవారం మాట్లాడదుసింగరేణి మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు సహాయ కేంద్రాల్లో అవసరమైన ధ్రువపత్రాలు అందజేస్తే, నిర్వాహకులు నమోదు ప్రక్రియలో సహకరించి, దరఖాస్తు సమర్పించిన అనంతరం రసీదును అందజేస్తారని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల అర్హులైన పట్టభద్రులు నవంబర్ 6లోగా దరఖాస్తు చేసుకొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ చైతన్య మెకానికల్ విద్యార్థి అఖిల్ కుమార్‌కు రూ.10 లక్షల వార్షిక ప్యాకేజీ.

- ఏలేయేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఉద్యోగానికి ఎంపిక ప్రతిభతో సత్తా చాటిన విద్యార్థి.

ఖమ్మం అక్టోబర్ 30 మీ వార్త ప్రతినిధి: ఏలేయేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌లో శ్రీ చైతన్య మెకానికల్ విద్యార్థి రూ.10 లక్షల వార్షిక వేతనంతో అఖిల్ కుమార్ ఎంపిక స్థానిక పొన్నేకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన వర్చువల్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సంస్థ ఏలేయేషన్ ప్రైవేట్ లిమిటెడ్లో మెకానికల్ ఇంజనీరింగ్‌కు చెందిన విద్యార్థి సరిమళ్ల అఖిల్ కుమార్ రూ.10 లక్షల వార్షిక వేతన ప్యాకేజీతో ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణమని కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఐటీ రంగంతో పాటు మెకానికల్, ఈఈఈ, ఈసీఈ వంటి కోర్ ఇంజనీరింగ్ విభాగాలకు కూడా దేశీయ, అంతర్జాతీయ సంస్థల్లో మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా మెకానికల్ విభాగంలో తెలంగాణలోని గ్రామీణ ప్రాంత ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులకు రూ.10 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం లభించడం విశేషమని పేర్కొన్నారు.కోర్ బ్రాంచీలకు ప్రాధాన్యత తగ్గిందనే అపోహను విద్యార్థులు విడనాడాలని, నైపుణ్యాలు పెంపొందించుకుంటే ఏ రంగంలోనైనా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు.ఏలేయేషన్ ప్రైవేట్ లిమిటెడ్





హెచ్.ఆర్. అపూర్వ బాపతి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి పాఠ్యాంశాల పరిజ్ఞానంతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, సాంకేతిక నైపుణ్యాలు, కోడింగ్ ఆధునిక సాంకేతికతలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. నిరంతర అభ్యాసమే విజయానికి ప్రధాన ఆయుధమని పేర్కొన్నారు.కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ,యాజమాన్యం విద్యార్థుల భవిష్యత్తుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ నాణ్యమైన విద్యతో పాటు ఉద్యోగాలకు అవసరమైన శిక్షణ అందిస్తోందని తెలిపారు. ఈ కృషి ఫలితంగా రికార్డు స్థాయిలో ప్రాంగణ నియామకాలు సాధ్యమవుతున్నాయని, రాబోయే రోజుల్లో మరిన్ని ప్రముఖ సంస్థలను కళాశాలకు తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటా చలపతి మాట్లాడుతూ, విద్యార్థులకు మొదటి సంవత్సరం నుంచే ఉద్యోగాలకు అవసరమైన శిక్షణ, సాంకేతిక నైపుణ్యాలు, మాక్ ఇంటర్వ్యూలు మరియు కమ్యూనికేషన్ స్కిల్స్‌లో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తెలిపారు.విద్యార్థులు తమ ఆసక్తికి అనుగుణంగా కోర్ సాఫ్ట్‌వేర్ రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా కళాశాల డీన్ డాక్టర్ వి. సుదర్శన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ కానుగంటి,మెకానికల్ విభాగ అధిపతి శ్రీ కుమార్, డిప్లొమా ఇన్‌చార్జి కృష్ణ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ఎంపికైన విద్యార్థుని అభినందించారు.

హత్యా రాజకీయాల సంస్కృతి ఎవరిదో జిల్లా ప్రజలకు తెలుసు.

- అత్యంత సంక్లిష్టమైన రామారావు హత్య మిస్టరీని చేయించిన పోలీసులకు అభినందనలు.

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.

ఖమ్మం అక్టోబర్ 30 మీ వార్త ప్రతినిధి:





ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో హత్యా రాజకీయాల సంస్కృతి ఎవరిదో జిల్లా ప్రజలకు క్షుణ్ణంగా తెలుసని అన్నారు. మన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పై సి పి యం నాయకులు చేస్తున్న ఆరోపణలు సత్య దూరమని అన్నారు.రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.గతంలో మధిర నియోజకవర్గం లో హత్యలు,నిరంతర కొట్లాటలతో రక్తం ఏరులై ప్రవహించేదని భట్టి విక్రమార్క మల్లు మొదటి సారి శాసనసభ సభ్యులు అయిన తర్వాత నియోజకవర్గంలో శాంతి నెలకొందని, భట్టి విక్రమార్క మల్లు శాంతి స్వభావులని,ప్రజాస్వామ్య,ప్రగతిశీల భావజాలం గల మచ్చలేని రాజకీయ నేత అని అన్నారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు,సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ సామినేని రామారావు హత్య జరిగిన రోజు రామారావు కి అత్యంత సన్నిహితంగా ఉండే వ్యక్తి వచ్చి అన్నయ్య ఏడి అని అడిగితే బయటకు వెళ్లారని చెప్పగా ఇంటి ముందు చూసి మరల వెనకకి వెళ్ళి చూడగా రామారావు రక్తపు మడుగులో చనిపోయి ఉండటం గమనించారని, అదే రోజు ఉదయం 10.00 గంటలకు పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు, బండి రమేష్ లు పాతర్లపాడు రామారావు సతీమణితో మంతనాలు చేసి పాతర్లపాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు బొర్రా ప్రసాద్,రామకృష్ణలు రామారావుని పొడిచి పారిపోయారని తప్పుడు కంప్లైంట్ రాయించి ఇచ్చారని, అనంతరం రామారావు హత్యపై పోలీసులు,సైన్స్ టెక్నికల్ టీములతో కలిసి సంక్లిష్ట మైన రామారావు హత్య కేసు మిస్టరీని చేయించారని, పోలీస్ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదే విధంగా పాతర్లపాడు గ్రామంలో గ్రామ ప్రజలు భట్టి విక్రమార్క మల్లు చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై సర్పంచ్, యం పి టి సి, పి ఏ సి ఎస్ డైరెక్టర్ లగా కాంగ్రెస్ నాయకులను ఎన్నుకున్నారని అటువంటి గ్రామ కాంగ్రెస్ నాయకులకు రామారావును హత్య చేయించవలసిన అవసరం లేదని, సి పి యం నాయకులు ఇకనైనా భట్టి విక్రమార్క మల్లు పై,కాంగ్రెస్ పార్టీ పై బురదజల్లే అసత్య ఆరోపణలు మానుకొని పోలీస్ విచారణకు సహకరించాలని అన్నారు.అనంతరం శాసనమండలి మాజీ సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావులు మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రజాస్వామ్య భావజాలం గల శాంతి స్వభావులని అటువంటి మచ్చలేని రాజకీయ నేతపై సి పి యం నాయకులు నిరాధార ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. అదే విధంగా రామారావు హత్య వెనుక ఆర్థిక పరమైన వ్యవహారాలు ఉన్నాయని చెప్తున్నారని, ఇప్పటి వరకు పోలీసులు విచారణ చేసి కొంత మందిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపారని విచారణ అయిపోలేదని ఇంకా జరుగుతుందని, నిజం తేలాలంటే తమ్మినేని బృందం శాస్త్రీయ పరీక్షలకు సహకరించాలని తద్వారా అసలైన దోషులు బయటకు వస్తారని, రామారావు హంతకులను పట్టుకొని వారికి తగిన శిక్ష పడేవరకు, రామారావు కుటుంబానికి సరైన న్యాయం జరిగే వరకు వదిలేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చోటాబాబా, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, బొడ్డు బొందయ్య, పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు బచ్చలకూర నాగరాజు, బోజెడ్ల సత్యనారాయణ, దామా స్వరూప తదితర నాయకులు పాల్గొన్నారు.

పేద ముస్లింలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి.

- నిలువ నీడలేని నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలి.

- ప్రభుత్వం వెంటనే స్పందించాలి: ముస్లిం మైనారిటీ రక్షణ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు ఎస్.కె. జహురుద్దీన్ బాషా.


చర్ల అక్టోబర్ 30 మీ వార్త ప్రతినిధి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని నిరుపేద ముస్లిం కుటుంబాలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించి, వారికి అండగా నిలవాలని ముస్లిం మైనారిటీ రక్షణ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు ఎస్.కె. జహురుద్దీన్ బాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం చర్ల మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ముస్లిం మైనారిటీ రక్షణ సంక్షేమ సంఘం నాయకులు పర్యటించి, స్థానిక ముస్లిం కుటుంబాలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సంఘం నాయకుల దృష్టికి తీసుకువచ్చారు.



అనంతరం జహురుద్దీన్ బాషా మాట్లాడుతూ.. మండలంలోని అనేక ముస్లిం కుటుంబాలు తీవ్ర పేదరికంతో ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత ఇళ్లు, ఇంటి స్థలాలు లేకపోవడంతో ఒకే ఇంట్లో మూడు, నాలుగు కుటుంబాలు ఇరుకైన పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా ఒంటరి మహిళలు, వృద్ధులు, నిరుపేద కుటుంబాలు కనీస వసతులు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం మైనారిటీ పేదల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. సొంత నివాసం లేని నిరుపేద ముస్లిం కుటుంబాలను పారదర్శకంగా గుర్తించి, అర్హులైన వారందరికీ ప్రాధాన్యత క్రమంలో ఇంటి స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి, గౌరవప్రదమైన జీవనం సాగించేలా చర్యలు తీసుకోవాలని ఎస్.కె. జహురుద్దీన్ బాషా ప్రభుత్వాన్ని కోరారు.

రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు.

దమ్మపేటఅక్టోబర్ 30 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు: దమ్మపేట పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో మొత్తం 62 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసిన దాతలకు, శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రతి ఒక్కరికీ దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. రక్తదానం అనేది మరొకరి ప్రాణాలను కాపాడే మహత్తరమైన సేవ. ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతలుగా నిలిచే ఈ కార్యక్రమంలో 62 యూనిట్ల రక్తాన్ని సేకరించడం ఎంతో సంతోషకరమైన విషయం. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సమయాన్ని కేటాయించి, బాధ్యతగా పాల్గొని సహకరించిన ప్రతి ఒక్కరి సేవలు అభినందనీయం. ముఖ్యంగా రక్తదాన శిబిరానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువతకు మరోసారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరుకుంటున్నామని కక్కిరాల రమేశ్ దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,చిన్నశెట్టి చిట్టిబాబు, దమ్మపేట టౌన్ అధ్యక్షులు వనమాల శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి తెలియజేశారు.



తినేది ప్రొటీన్ల కోసమా.. అనారోగ్యాన్ని కొనితెచ్చుకోవడానికా?

- దాణా నుంచి దుకాణం దాకా నిఘా ఏదీ?

- కోళ్ల పెంపకంపై పర్యవేక్షణ పెంచాలి.. మాంసం నాణ్యతపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలి.

- ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే సహించేదెవరు? అధికారులూ.. ఇకనైనా కళ్లు తెరవండి..

సత్తుపల్లి అక్టోబర్ 30 మీ వార్త ఆర్‌సీ:

ప్రొటీన్లు పుష్కలంగా లభిస్తాయని ఎంతో ఇష్టంగా తింటున్న చికెన్.. నాణ్యత లోపిస్తే ఆరోగ్యానికి ముప్పుగా మారుతుందా? కోళ్లకు అందిస్తున్న దాణా నాణ్యత ఎంత? పౌల్ట్రీ ఫారాల్లో పరిశుభ్రత పాటిస్తున్నారా? దుకాణాల్లో విక్రయిస్తున్న మాంసం ఎంతవరకు సురక్షితం? అసలు వీటన్నింటినీ పర్యవేక్షించాల్సిన అధికారుల తనిఖీలు ఏ స్థాయిలో జరుగుతున్నాయి? ప్రస్తుతం వినియోగదారుల నుంచి వినిపిస్తున్న ప్రశ్నలివి. పేద, మధ్యతరగతి కుటుంబాల నుంచి సంపన్నుల వరకు ఆహారంలో భాగమైన చికెన్ విషయంలో నాణ్యతకు భరోసా కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. వ్యాపారం ఎవరు చేసినా ప్రజల ప్రాణాలతో రాజీపడే పరిస్థితి ఉండకూడదు.



దాణాలో ఏముంది?.. కోడి ఆరోగ్యమెంత.

కోడి పిల్ల పౌల్ట్రీ ఫారంలో అడుగుపెట్టినప్పటి నుంచి మార్కెట్‌కు చేరే వరకు ప్రతి దశలోనూ నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిందే. కోళ్లకు అందించే దాణా, తాగునీరు, పెంపకంలో వినియోగించే మందులు, ఫారాల్లో పరిశుభ్రత తదితర అంశాలపై నిరంతర పర్యవేక్షణ అవసరం. నిషేధిత పదార్థాలు వినియోగిస్తున్నారా? మందుల వాడకంలో నిబంధనలు పాటిస్తున్నారా? మాంసం విక్రయానికి ముందు అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారా? అనే అంశాలను సంబంధిత శాఖలు పరిశీలించాలి.

చికెన్‌తో ఫుడ్ పాయిజనింగ్ ముప్పు..

కలుషితమైన, సరిగ్గా ఉడకని చికెన్ ద్వారా సాల్మొనెల్లా, క్యాంపిలోబాక్టర్ వంటి హానికర బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశించే ప్రమాదం ఉంది.

ఏజెన్సీలో ధాన్యం కొనుగోళ్లలో దళారీ వ్యవస్థపై కఠిన చర్యలు తీసుకోవాలి: తుడుందెబ్బ.

- చర్ల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత.

చర్ల అక్టోబర్ 30 మీ వార్త ప్రతినిధి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో శుక్రవారం ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) కమిటీ ఆధ్వర్యంలో చర్ల తహసీల్దార్‌కు ఏజెన్సీ ప్రాంతంలో ధాన్యం కొనుగోళ్ల పేరుతో కొనసాగుతున్న దళారీ వ్యవస్థను అరికట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ భద్రాద్రి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలో ధాన్యం కొనుగోళ్లలో దళారీ వ్యవస్థ విచ్చలవిడిగా కొనసాగుతూ ఆదివాసీ రైతులను మోసం చేస్తోందని అన్నారు. వరి ధాన్యం కొనుగోళ్ల సమయంలో తేమశాతం పేరుతో దళారీలు ఏకమై రైతులకు గిట్టుబాటు ధర దక్కకుండా చేస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతానికి వలస వచ్చిన గిరిజనేతరులు వ్యాపారాలు నిర్వహిస్తూ ఆదివాసీ ప్రజలను మోసం చేస్తున్నారని, ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు (సీసీ కేంద్రాలు) ఏర్పాటు చేయాలని, ఇందిరా క్రాంతి పథం మహిళా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని కోరారు. ఎలాంటి అనవసర నిబంధనలు, ఆంక్షలు విధించకుండా ఆదివాసీ రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసి వారికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యపై వ్యవసాయ శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ఏజెన్సీలో దళారీ వ్యవస్థను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని, ఆదివాసీ రైతులకు న్యాయం జరిగేలా చూడాలని పూనెం వరప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల తుడుందెబ్బ అధ్యక్షులు పూనెం రవికిరణ్, ఉపాధ్యక్షులు తుర్రం ఆదినారాయణ, పురిటి ప్రశాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ కలం శ్రీనివాస్, సహాయ కార్యదర్శి తాటి శ్రీను, కార్యదర్శి అలెం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలి.

- దేశం కోసం ధర్మం కొరకు పనిచేయండి.

- సేవా భారతి ప్రాంత సేవా ప్రముఖ్ శివశంకర్.

చర్ల అక్టోబర్ 30 మీ వార్త ప్రతినిధి:

ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని తెలంగాణ సేవాభారతి ప్రాంత సేవా ప్రముఖ్ శివశంకర్ అన్నారు. నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ తెలంగాణ, వనవాసీ కళ్యాణ పరిషత్, సేవాభారతి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ రామదాసు స్వాస్థ్య సేవాయాత్ర కార్యక్రమ ప్రారంభోత్సవం సందర్భంగా చర్లలోని కొమరం భీం విద్యార్థి నిలయంలో సేవాభారతి చర్ల మండల కార్యదర్శి కీర్తి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో శివశంకర్ మెడికోలను ఉద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాలలో గిరిజన గ్రామాలలో సేవ చేసేందుకు 500 మంది వైద్య విద్యార్థులు ముందుకురాగా అందులో 100 మంది ఎంపికయి చర్ల మండలంలోని 10 మారుమూల ఆదివాసీ గ్రామాలలో మూడు రోజుల పాటు ఉచితంగా వైద్యం చేసేందుకు ఎంపికవ్వడం గర్వకారణమని పేర్కొన్నారు. వనవాసీ కళ్యాణ పరిషత్ 1952 లో ప్రారంభమయి నేడు దేశ వ్యాప్తంగా 27 రాష్ట్రాలకు విస్తరించి ప్రతి ఏటా ఏడు వేలమంది నిరుపేద ఆదివాసీ విద్యార్థులకు విద్యా బుద్ధులను నేర్పిస్తోందని వివరించారు. మారుమూల అటవీప్రాంత గ్రామాల ప్రజలకు విద్యావైద్యం అందించేందుకు ఈ సంస్థ ఏర్పడిందని వెల్లడించారు.





సంస్థలో విద్యాబుద్ధులు నేర్చుకున్న వారిలో నేడు అనేక హోదాలలో స్థిరపడ్డారని వివరించారు. సంస్థ ద్వారా జిల్లాలో 62 ఏకోపాధ్యాయ విద్యా కేంద్రాలను నిర్వహిస్తూ ఆదివాసీల జీవితాలలో వెలుగులు నింపుతున్నట్లు పేర్కొన్నారు. ఆపద సమయంలో వనవాసీ, సేవాభారతి సంస్థల పనితీరు అమోఘమని తెలిపారు. కోరానా సమయంలో అనేకమంది కార్యకర్తలకు సోకినా వెనుదిరగకుండా సేవలను అందించారని, ఇటువంటి సేవాభావం కేవలం సంఘ్ పరివార్ లోనే ఉంటుందని వివరించారు. ప్రతి ఒక్కరూ దేశం కొరకు ధర్మం కోసం పనిచేసినపుడే ఆదేశం నిలబడుతుందని ఉద్బోధించారు. దేశం కోసం అనేక మంది ప్రాణత్యాగం చేసిన ఫలితంగా నేడు మనమంతా సుఖ జీవనం సాగిస్తున్నామన్నారు. ఛత్రపతి శివాజి, స్వామి వివేకానంద, నేతాజి సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు వంటి మహనీయులు దేశం కొరకు పనిచేసినందునే నేటికి వారిని స్మరించుకుంటున్నామని గుర్తుచేసారు. సమాజం కొరకు పనిచేస్తే సమాజం మనల్ని గుర్తిస్తుందని, పేదల కొరకు పనిచేసినపుడే మానవ జీవితానికి సార్థకత ఉంటుందని పేర్కొన్నారు. సమాజం కొరకు పనిచేయని వ్యక్తి జీవితం వ్యర్థమన్నారు. ప్రతి ఒక్కరూ ధైర్యంతో ముందుకు సాగి విజయం సాధించాలని అన్నారు. వైద్య విద్యార్థులు భారాభారం అనుకోకుండా వివిధ జిల్లాల నుండి మారుమూల గిరిజన గ్రామాలలో మూడు రోజులపాటు సేవలందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మన కొరకు కాకుండా సమాజం కొరకు పనిచేసినపుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని, వైద్య విద్యార్థులు ఈ దిశగా అడుగులు వేయడం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని ప్రశంసించారు. కార్యక్రమంలో న్యూరో సర్జన్ డాక్టర్ నాగరాజు, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ సాయి సందీప్, వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రాంత మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, ఖమ్మం, సిద్దిపేట, మహబూబాబాద్, నల్గొండ, భూపాలపల్లి, సూర్యాపేట, రంగారెడ్డి, కరీంనగర్, నిజామాబాద్ జిల్లా లకు చెందిన 100 మంది వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.ఖ

కాంగ్రెస్ పాలనలో సింగరేణి మండల అభివృద్ధి శూన్యం.

కారేపల్లి అక్టోబర్ 30 మీ వార్త ప్రతినిధి:

స్వాతంత్రం వచ్చి 80 ఏండ్లు, తెలంగాణ వచ్చి 13 సంవత్సరాలు పూర్తవుతున్న సింగరేణి మండల అభివృద్ధి శూన్యమని సిపిఎం సింగరేణి మండల కార్యదర్శి కే నరేంద్ర విమర్శించారు. కారేపల్లి లోశుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తన హయాంలోనే సింగరేణి మండలం అభివృద్ధి చెందిందని గొప్పలు చెబుతున్నారని అది సత్యదూరం అని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా 100 కోట్లు మంజూరి చేయించి వైరా నియోజకవర్గానికి నీళ్లు ఇప్పించానని చెబుతున్నారని ఇది ప్రస్తుత వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న సొంత ప్రాంతానికి నీళ్లు తీసుకెళ్లడానికి వైరా నియోజకవర్గ భూములు తీసుకున్నారని ఆరోపించారు. సరైన ప్యాకేజీ ఇవ్వకుండా వ్యవహరించిన పట్టించుకోలేదని, సీతారామ ప్రాజెక్టు ద్వారా సింగరేణి మండలంలో గిరిజన గిరిజనేతర పేదల భూములు పోవటం తప్ప మండల భూములకు ఒక చుక్క సాగు,తాగునీరు రాదని అన్నారు.సింగరేణి మండలం 41 గ్రామపంచాయతీలు, సుమారు 100 గ్రామాలు, సుమారు లక్ష జనాభా, గిరిజన గిరిజనేతర పేదలు ఉన్నారని తెలిపారు. విద్యారంగ పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయని కనీసం ఒక డిగ్రీ కాలేజ్, బీసీ హాస్టల్ కు సొంత భవనం, కాలేజీ హాస్టల్ కు సొంత భవనం, మండల కేంద్రంలో ఎస్సీ ఎస్టీ బాలుర బాలికల హాస్టల్స్ లేకపోవడం తో విద్యార్థులు ఇబ్బందుల పాలవుతున్నారన్నారు. వైద్యరంగం పరిస్థితి మరీ దారుణమని కేవలం మండల కేంద్రంలో ఒకే ఒక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నదని కమ్యూనిటీ హెల్త్ సెంటర్గా మార్చాలని ఎన్ని మార్లు విజ్ఞప్తులు, వినతులు చేసిన మంజూరు చేయించే కృషి జరగలేదని విమర్శించారు. పోడు భూముల కోసం ఎంతో కృషి చేశామని చెబుతున్నారని ఎర్రబోడు ప్లాంటేషన్స్ రైతులు పోరాడుతుంటే హామీ ఇచ్చి ఇంతవరకు ఆ గిరిజన గిరిజన ఇతర పేద రైతులకు భూములు ఎందుకు ఇప్పించలేదని, మొక్కలు వేస్తుంటే కేసులు ఎందుకు పెట్టించారని విమర్శించారు. పోడు భూములకు హక్కు పత్రాలు, విద్యుత్ సౌకర్యం, సాగునీటి బోర్లు సిపిఎం పార్టీ పోరాడి సాధించినవేనని తెలిపారు., పార్టీ నాయకులపై పొడి సాగుదారులపై పెట్టిన కేసులే దీనికి నిదర్శనమని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పోడు భూముల రక్షణకై, సాగుదారులకు హక్కు పత్రాలు కై ఎలాంటి కృషి జరగలేదని అన్నారు. సింగరేణి మండలంలో జరిగిన అభివృద్ధి ఈ మండల ప్రజలు పోరాడి సాధించుకున్నదేనని, సింగరేణి మండలా అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించామని చెబుతున్న వైరా శాసనసభ్యులు దానిని ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. మిగిలిన ఎమ్మెల్యే పదవి, అధికార పార్టీ శాసనసభ్యునిగా ప్రభుత్వ కాలాన్ని ఉపయోగించుకొని సింగరేణి మండల అభివృద్ధికి కృషి చేయాలని హితవు పలికారు.



కారేపల్లిలో భట్టీ, సీపీ దిష్టిబొమ్మల దహనం.

- భట్టీకి దాబేదారుగా సీపీ వ్యవహార శైలీ.



కారేపల్లి అక్టోబర్ 30 మీ వార్త ప్రతినిధి: సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామినేని రామారావు హత్య చేసిన నిందితులను వదిలి కేసును పక్కదారి పట్టిస్తున్న తీరుకు నిరసనగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం కారేపల్లిలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఖమ్మం సీపీ ల దిష్టిబొమ్మలను సిపిఎం సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్రలు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ఉప ముఖ్యమంత్రి హోదలో మల్లు భట్టి విక్రమార్క హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. భట్టి డైరక్షన్ లో సీపీ నడుచుకుంటూ దాబేదారుగా మారారని విమర్శించారు. ఉద్యమాల గుమ్మం చైతన్యవంతమైన ప్రజలు ఉన్న ఖమ్మం జిల్లాలో పోలీసు వ్యవస్థకు తలవొంపులు తెచ్చే విధంగా సీపీ వ్యవహారశైలీ ఉందన్నారు. సామినేని రామారావు హత్యకేసులో సంబంధం లేని వారిని అరెస్టు చేసి కేసు పక్కదోవపట్టిస్తున్నారన్నారు. హత్య కేసు సిట్ ద్వారా విచారణ జరిపించి దోషులను శిక్షించాలని, భట్టిని మంత్రి వర్గం నుండి భర్తరఫ్ చేయాలని, సీపీని బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. రామారావు హత్య కేసులో అసలైన నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని లేని యెడల ఉద్యమాలను ఉధృతం చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం హత్య రాజకీయాలను ఎండగడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముక్క సీతారాములు, రేగళ్ల మంగయ్య, ముండ్ల ఏకాంబరం, శ్రీరాములు, తిరపయ్య, సైదులు, కోటయ్య, సంపత్, మంద శ్రీను, తగర బాబు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో ప్రతి అర్హులైన పట్టభద్రుడు పేరు నమోదు చేసుకోవాలి.

- నవంబర్ 6వ తేదీలోగా ఓటరు నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలి.

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

ఖమ్మం అక్టోబర్ 30 మీ వార్త ప్రతినిధి: నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులందరూ ఓటరు జాబితాలో తమ పేర్లను తప్పనిసరిగా నమోదు





చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఖమ్మం నగరంలోని చర్చ్ కాంపౌండ్, గాంధీ చౌక్, నూతన మున్సిపాలిటీ కార్యాలయం, రోటరీ నగర్ ప్రాంతాల్లో జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొని పట్టభద్రులకు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కుని వియోగించుకున్నప్పటికీ ప్రస్తుత ఓటరు జాబితాలో పేరు ఆటోమేటిక్‌గా కొనసాగదని, ప్రతి ఒక్కరూ మరోసారి తప్పనిసరిగా తమ పేరును నమోదు చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల సంఘం కొత్తగా ఓటరు జాబితాను రూపొందిస్తున్నందున ఖమ్మం నగరంతో పాటు జిల్లాలోని అర్హులైన పట్టభద్రులందరూ నవంబర్ 6వ తేదీలోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.2023 అక్టోబర్ 31వ తేదీ నాటికి ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ పూర్తి చేసిన వారందరూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు అర్హులని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.దరఖాస్తుకు డిగ్రీ సర్టిఫికెట్ జతచేయాలని, సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో లేదా బూత్ స్థాయి అధికారుల వద్ద దరఖాస్తులు సమర్పించవచ్చని చెప్పారు.
ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, మన ఓటు హక్కును మనం వినియోగించు కోవాలంటే ముందుగా ఓటరు జాబితాలో మన పేరు ఉండేలా చూసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. ప్రతి పట్టభద్రుడు బాధ్యతగా ఓటరు నమోదులో పాల్గొని, ఎన్నికల ప్రక్రియలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, కాంగ్రెస్ నగర అధ్యక్షులు దీపక్ చౌదరి, ఎర్రం బాలగంగాధర్ తిలక్, పైడిపల్లి సత్యనారాయణ, నారాయణరావు, డివిజన్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గా ప్రసాద్.

నేలకొండపల్లి అక్టోబర్ 30 మీ వార్త ఆర్ సి: నేలకొండపల్లి పట్టణంలోని శ్రీకర గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు నాచేపల్లి గ్రామానికి చెందిన గట్టికొండ వెంకన్న, నీలమ్మ దంపతుల కుమారుడి వివాహ వేడుకలలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ పాల్గొని, నూతన వధూవరులు తిరుపతిరావు, పూజిత లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు..



జాబు కార్డు కలిగిన ప్రతి కూలీకి 125 రోజులు ఉపాధి పనులు.

- శ్రమిస్తే రోజుకు రూ.300 వేతనం చెల్లింపు.
- ఎల్ నినో ప్రభావం దృష్ట్యా ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి.
- కామేపల్లి ఎంపీడీవో ధరావత్ సోంలాల్.





కామేపల్లి అక్టోబర్ 30 మీ వార్త ప్రతినిధి:

ఎల్ నినో ప్రభావం దృష్ట్యా ఉపాధి హామీ పథకం పను లను కూలీలు సద్వినియో గం చేసుకోవాలని ఎంపీడీవో ధరావత్ సోంలాల్ కోరారు. కామేపల్లి మండలం బర్ల గూడెం పంచాయితీలో వీబీజీ రాంజీ పనులను శుక్రవారం క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించారు.ఎల్ నినో ప్రభావ పరిస్థితులపై అవగా హన కల్పించి చైతన్య పరిచారు.ఈ సందర్భంగా ఎంపీడీవో కూలీలకు పలు సూచనలు చేశారు.జాబు కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పథకం కింద 125 రోజులు పని దినాలు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం శ్రమిస్తే ప్రతి కూలికి రోజుకి రూ.300 వేతనం చెల్లించడం జరుగుతుందన్నారు. కూలీలు ప్రతిరోజు ఉదయం 6 గంటలకు పని ప్రదేశానికి చేరుకొని ఫోటో దిగాలని, పనులు ముగిసేక కూడా విధిగా ఫోటో దిగాల ని కోరారు. కష్టపడి పని చేస్తే రోజుకు 300 చొప్పున వేతనం పొంది ఉపాధి అవకాశాలను మెరుగుపర చుకోవటంతో పాటు ఆర్థికంగా బలోపేతం కావచ్చు అన్నారు.పనులు చేయటం వలన వ్యాధుల బారిన పడరని, పైగా ఆరోగ్యంగా ఉంటారని, ఆర్థికంగా కూడా ఎదుగుతా రని తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఈసీ దామాల వెంకటేశ్వర్లు, సర్పంచ్ మాలోతు కిషన్ నాయక్, టీఏ భాస్కర్, మేట్ వీరు, ఉపాధి కూలీలు, ముఠామే స్త్రిలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంచేందుకు ప్రత్యేక ఏర్పాట్లు.



దమ్మపేట అక్టోబర్ 30 మీ వార్త ఆర్ సి పనమాల శ్రీనివాసరావు: దమ్మపేట మండలం పట్వారిగూడెం పాఠశాలలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పట్వారిగూడెంలో చిన్నారులను చదువుపై ఆసక్తి కలిగించేలా ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమరీ తరగతి గదిని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారుల వయసుకు తగిన విధంగా విద్యను సులభంగా అర్థం చేసుకునేలా వివిధ రకాల ఆట వస్తువులు మరియు ఆకర్షణీయమైన బోధనా సామగ్రిని ఏర్పాటు చేశారు. ఆటపాటల ద్వారా విద్యను నేర్చుకునే విధానం చిన్నారుల్లో చదువుపై ఆసక్తిని పెంచడంతో పాటు వారి ఆలోచనా శక్తి, సృజనాత్మకతను అభివృద్ధి చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో కూడా చిన్నారులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ఇలాంటి ఏర్పాట్లు ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే చదువుపై మక్కువ పెంచుకుని ఉన్నత లక్ష్యాలను సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కూరం అర్జున్ రావు, మండల విద్యాశాఖ అధికారి జగపతి రావు, జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ, ఉపసర్పంచ్ బొల్లికొండ నాగేశ్వరరావు, వాసం శ్రీనివాసరావు, గ్రామకమిటీ అధ్యక్షులు రెడ్డిమల్ల వెంకటేశ్వరరావు, కోటగిరి యుగేంద్ర రావు, చెలికాని ప్రసాద్, వాసం వేణు తదితరులు పాల్గొన్నారు.

కామేపల్లి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో.

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దిష్టిబొమ్మ దగ్ధం.
- సామినేని రామారావును హత్య చేసిన అసలు నిందితులను తక్షణమే పోలీసులు అరెస్ట్ చేయాలి
- సిపిఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ.



కామేపల్లి, అక్టోబర్ 30 మీ వార్త ప్రతినిధి: కామేపల్లి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ముచ్చర్ల- మద్దులపల్లి ప్రధాన



రహదారిపై రాస్తారోక్ నిర్వహించారు. సిపిఎం నేత సామినేని రామారావు హత్యను నిరసిస్తూ హత్య చేసిన అసలు నిందితులను తక్షణమే పోలీసులు అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సిపి పై చర్యలు కూడా తీసుకోవాలని కోరారు. అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ మాట్లాడుతూ రామారావు హత్య గావింపబడి సంవత్సరకాలం పూర్తి అయిన ఇప్పటి వరకు సిపి నిందితులను పట్టుకుని అరెస్టు చేయకుండా ఎవరినో తీసుకొచ్చి వీళ్లే హత్య చేశారని కట్టుకథలు చెబుతూ కేసును పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నా రని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు బాదావత్ శ్రీను,అనంతుల రాజశేఖర్, నర్సిరెడ్డి, నాగేశ్వరావు, దుగ్గి వెంకట రాములు, రామాచారి, అడప రామనాథం, ఉపేందర్, లక్ష్మీనారాయణ తదితరు లు పాల్గొన్నారు.

బీసీ(ఏ)లో ముదిరాజులను చేరిస్తే
రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ నష్టం.

- అధికారంలో ఉన్నామని అనవసరమైన నిర్ణయాలు తీసుకోవద్దు.
- కెసిఆర్ పాలన పతనానికి ఇలాంటి నిర్ణయాలు కారణం.

కొత్తగూడెం అక్టోబర్ 30 మీ వార్త ఆర్ సి:

అధికారం ఉందని పనికిమాలిన నిర్ణయాలు తీసుకుంటే పతనం తప్పదని బీసీఏ గ్రూపులో ఉన్న నాయకులు హెచ్చరించారు. కులం మీటింగ్ నాకు పిలిచారని వారిని ఆకాశానికి ఎత్తిన పరవాలేదు, మిగతా కులాల ఆగ్రహానికి బలి కావడం సరైన పద్ధతి కాదని బీసీ(ఏ) నాయకులు హెచ్చరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీసీఏ గ్రూప్ కులాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ఇటీవల హైదరాబాద్ రవీంద్రభారత్ లో ముదిరాజ్ కులస్తుల సమావేశంకి హాజరైన ముఖ్యమంత్రి వారి మెప్పుకోసం ముదిరాజ్ కులస్తులను బిసి-డి గ్రూప్ నుండి బీసీఏలో కలపడానికి హామీ ఇవ్వడం దురదృష్టకరమైన ప్రకటనాది, గతంలో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో కూడా ముదిరాజులను బీసీఏలో కలపడానికి ప్రయత్నాలు చేసినారు కానీ వాటిని మన బీసీ ఏ గ్రూపులోని నాయి బ్రాహ్మణ రజక, ఇతర కులాల నాయకులు సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. ముదిరాజులు హైకోర్టులో కేసులు వేస్తే సమర్థవంతంగా ఎదుర్కొని కేసు కొట్టి వేయించే విధంగా విజయం సాధించినారు.
మరల వారు సుప్రీంకోర్టులో కూడా కేసు వేశారు దానిని కూడా మన నాయకులు సమర్థవంతంగా ఎదుర్కొని కేసు కొట్టి వేసే విధంగా ప్రయత్నాలు చేసినారు. కోర్టులోకి వేసిన కేసులు కొట్టివేయిస్తున్న సందర్భంలో ఇప్పుడు రాజకీయంగా ఓటు బ్యాంకు ద్వారా దెబ్బకొట్టాలని ప్రయత్నాలు చేస్తున్నారు. అన్నిటిని ఇప్పుడున్న బీసీ ఏ గ్రూపులోని 57 కులాల వారు పోరాటం చేసి వారి ప్రయత్నాన్ని తిప్పికొట్టాలని భావితరాల మన పిల్లలకు రాబోయే ముప్పు నుంచి మనము కాపాడాలని విద్యా ఉద్యోగాలు ఇప్పుడిప్పుడే మనకు అందుతున్నావి
అధిక సంఖ్యకులైన ముదిరాజులు మనబీసి ఏ గ్రూపులోకి వస్తే మన పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది
కావున మన నాయి బ్రాహ్మణుల తరఫున పోరాటం చేయవలసిన అవసరం నేడు మన





ముందు ఉన్నది
ఈ విషయంలో ఈ యొక్క మెమోరాణం ఇవ్వడమే కాకుండా ధర్నాలు చేయడానికి కానీ రాస్తారోకోలు చేయడానికి గాని నిరాహార దీక్ష చేయడం గానీ అవసరమైతే ఆమరణ దీక్ష కు పూనుకోవాల్సిన అవసరము ఉన్నది. ప్రస్తుతము మన వృత్తిని మనం చేసుకోలేని పరిస్థితిలో ఉన్నాము కార్పొరేట్ వ్యవస్థ ద్వారా మన వృత్తిని మనకు కాకుండా చేస్తున్నారు. కనీసం మన పిల్లలు చదువుకొని ఉద్యోగాలు సంపాదించుకునే అవకాశాలు కూడా మనకు లేకుండా చేయాలనే ప్రమాదం ప్రస్తుతం పొంచి ఉన్నది కావున మనము అప్రమత్తంగా ఉండి ఐక్యతతో సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన అవసరం వచ్చింది. పోరాడితే పోయేది ఏమి లేదు బానిస సంకెళ్లు తప్ప అన్న శ్రీ శ్రీ మాటలను మననం చేసుకోవాల్సిన సందర్భం ఇప్పుడు వచ్చింది
మనకు ఈ యొక్క కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు తూముల సదానందం, జిల్లా గౌరవ అధ్యక్షులు కొమరవెల్లి రవీందర్, జిల్లా కోశాధికారి సోమలపల్లి బాలకృష్ణ, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు ఉప్పర్ల పుల్లారావు, జిల్లా సీనియర్ నాయకులు ఎర్ర శీను,
జిల్లా నాయకులు జంపాల వెంకన్న, జంపాల రమేష్, శ్రీరాముల ఉపేందర్, శ్రీరాములు ఉదయ్ కుమార్, బి జి ఎస్ పండు, నాగేంద్రబాబు, మని తేజ, లక్ష్మీదేవి పల్లె మండలం అధ్యక్షుడు ముత్యాల వేణు, కార్యదర్శి నాగవల్లి రాజు, ముత్యాల రమేష్, నాగవెల్లి రామకృష్ణ,
కొత్తగూడెం పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కురిమిళ్ళ రవికుమార్, ముత్యాల శశిధర్, అవుదుర్తి శ్యాం, రజక సంఘం నుంచి జిల్లా అధ్యక్షులు చిటికెన ముసలయ్య, పోగుల లక్ష్మీనారాయణ, నేరెళ్ల రమేష్, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు సుంకరి అజిత్ కుమార్, కార్యదర్శి దురిశెట్టి కుమార్, జంగంపల్లి రాజు, ఎర్ర కనకరాజు, పడిగేల కొండలు, నిమ్మటూరు మోహన్ రావు, ఉల్లెంగుల రమేష్, నాగేల్లి మల్లయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల పరిరక్షణే మా లక్ష్యం.. సంక్షేమమే మా ధ్యేయం.

- జర్నలిస్టుల హక్కుల సాధనకు ఐక్య పోరాటం.
- నవంబర్ నెలలో పినపాక నియోజకవర్గంలో జరిగే టీజేఎంయూ ద్వితీయ మహాసభను జయప్రదం చేయండి.
- పాత్రికేయులు తరలిరావాలని పిలుపు టీజేఎంయూ యూనియన్ పినపాక నియోజకవర్గ అధ్యక్షులు కొర్స రవి.
- అవకాశాలు లేక రక్షణ కరువై భేదాలు వీడి ఏకతాటిపైకి రండి.

మణుగూరు అక్టోబర్ 30 మీ వార్త ప్రతినిధి:

ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం కలమెత్తి పోరాడే జర్నలిస్టులు, నేడు తమ మనుగడ కోసమే పోరాడాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ పినపాక నియోజకవర్గ అధ్యక్షులు ఆవేదన వ్యక్తం చేశారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నవంబర్ నెలలో పినపాక నియోజకవర్గం, బూర్గంపాడు మండలం, సారపాకలో ద్వితీయ మహాసభను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ ఫౌండర్, రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ సురేష్ యాదవ్, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సామల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి జి ఉదయ్ రాఘవేంద్ర, జిల్లా కమిటీ హాజరవుతున్న ఈ మహాసభను జయప్రదం చేయాలని కోరారు.
అవకాశాలు లేక.. రక్షణ కరువై: యూనియన్ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ ఇనపనూరి ప్రభాకర్ ఆదేశాల మేరకు ఈ సభను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొర్స రవి మాట్లాడుతూ, సమాజ రక్షణలో అహర్నిశలు ముందుండే జర్నలిస్టులకు నేడు వృత్తి భద్రత, ఆరోగ్య రక్షణ కరువైందని తెలిపారు. సొంత గూడు లేక ఎంతో మంది పాత్రికేయులు అద్దె ఇళ్లలోనే జీవితాలను వెళ్లదీస్తున్నారని, వార్తా సేకరణ రంగంలో ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న విలేకరులపై బెదిరింపులు, అక్రమ కేసులు నిత్యకృత్యంగా మారడం అత్యంత విచారకరమన్నారు.



భేదాలు వీడి.. ఏకతాటిపైకి రండి:

రాజకీయ, వ్యక్తిగత భేదాలను పక్కనపెట్టి, మన హక్కుల సాధనకు వర్కింగ్ జర్నలిస్టులంతా ఏకతాటిపైకి రావాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. మన సమస్యలను మనమే గొంతెత్తి చాటాలని, ఇందుకోసం నవంబర్ నెలలో నిర్వహించే మహాసభలు వేదిక కానున్నాయని చెప్పారు. పినపాక నియోజకవర్గ పరిధిలోని పినపాక, బూర్గంపాడు, మణుగూరు, కరకగూడెం, గుండాల మండలాలకు చెందిన పాత్రికేయ మిత్రులందరు ఆహ్వానితులేనని ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ప్రతినిధులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ ద్వితీయ మహాసభను విజయవంతం చేయాలని కోరారు.

క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి.

- సత్తుపల్లిలో ఘనంగా రాష్ట్రస్థాయి 73వ మహిళా కబడ్డీ పోటీలు.
- టి జి ఈ జాక్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు.

ఖమ్మం అక్టోబర్ 30 మీ వార్త ప్రతినిధి: ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని, మువ్వ విజయ్ బాబు సారథ్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి 73వ మహిళా కబడ్డీ పోటీల కార్యక్రమానికి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం టీజీవో రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆటలు కేవలం వినోదానికి మాత్రమే పరిమితం కావని, వ్యక్తి శారీరక, మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. ముఖ్యంగా క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల, సమయపాలన, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించే మనస్తత్వాన్ని అలవర్చడంతో పాటు, జట్టుగా పనిచేయడం, పరస్పర సహకారం, ఐక్యత వంటి విలువలను క్రీడలు నేర్పుతాయని వివరించారు.
మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతున్న ప్రస్తుత తరుణంలో మహిళా క్రీడాకారిణులను ప్రోత్సహించడం ఎంతో అవసరమని అన్నారు. ముఖ్యంగా కబడ్డీ వంటి సంప్రదాయ క్రీడలు గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రాచుర్యం పొందాయని, మహిళలు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించేందుకు ఇలాంటి పోటీలు చక్కటి వేదికలుగా నిలుస్తాయని తెలిపారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సేవలను ప్రస్తావిస్తూ, ప్రజా జీవితంలో ప్రజలతో మమేకమై పనిచేయడం, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం, అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం వంటి అంశాలు ప్రజాప్రతినిధుల బాధ్యతను తెలియజేస్తాయని అన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ, మహిళా క్రీడాకారిణులకు ప్రోత్సాహం కల్పించే విధంగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి క్రీడా కార్యక్రమాల నిర్వహణ ద్వారా యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు మహిళలకు సమాన అవకాశాలు కల్పించేందుకు దోహదపడుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో క్రీడా వాతావరణం అభివృద్ధి చెందాలని, ప్రతిభ కలిగిన క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని నిరూపించుకొని రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టి జి ఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, రవీంద్ర ప్రసాద్, నరేంద్ర, తెళ్లూరి శ్రీనివాసరావు, కనపర్తి వెంకటేశ్వర్లు, రమేష్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి కొణిదెల శ్రీనివాస్ రావు, తాళ్లూరి శ్రీక్రాంత్, దుర్గాప్రసాద్, కోణార్, యర్ర రమేష్, అస్లాం, నిర్వాహకులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా క్రీడాకారిణులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.





ఏఐకేఎస్ మహాసభలు జయప్రదం కోరుతూ
భారీ బైక్ ర్యాలీ గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం.

- సామినేని హత్య హంతకుల అరెస్టులో సిపి కట్టు కథలకు నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం.

- హంతకుల గుర్తింపులో పోలీసులు కట్టుకథలు కట్టిపెట్టి నిజమైన హంతకుల కోసం దృష్టి పెట్టాలి.

నేలకొండపల్లి 30 అక్టోబర్ 30 మీ వార్త ఆర్ సి:





నేలకొండపల్లి మండల కేంద్రంలో నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొండ పట్టణంలో జరగనున్న అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ మహాసభల జయప్రదం కోరుతూ శుక్రవారం సిపిఐ(ఎం) తెలంగాణ రైతు సంఘం మండల కమిటీల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. తొలుత సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనం నుండి బయలుదేరిన భారీ బైక్ ర్యాలీ మండలంలోని గువ్వలగూడెం, ముజ్జుగూడెం, అనాసాగరం, నాచేపల్లి నుండి మంగాపురంతండా, రాయగూడెం, చెరువుమాదారం, భైరవునిపల్లి, బోదులబండ, మీదుగా కొనసాగింది. అక్కడినుండి మంద్రాజుపల్లి, కొత్తూరు, చెన్నారం, రాజేశ్వరపురం, మోటాపురం, గ్రామాలలో విస్తృత ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి మాట్లాడుతూ రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. రైతులు ఆరుగాలం అనేక వ్యయ ప్రయాసల కోర్చి పండించిన వివిధ పంటలకు గిట్టుబాటు ధరలను చెల్లించడంలో, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. రైతులు తాము పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లేకపోవడంతో పెరిగిన పెట్టుబడులు, తగ్గిన దిగుబడిలతో అప్పుల ఊబిలోకి కూరుకుపోయి గత్యంతరం లేక అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాతలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వాలు ఏమాత్రం సోయి లేకుండా వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయాన్ని, మట్టిని నమ్ముకున్న అన్నదాతకు కష్ట నష్టాలు అనేకం ఎదురైనా బెదరకుండా ఆత్మవిశ్వాసంతో దేశానికి అన్నం పెట్టేందుకు అహర్నిషలు కృషి చేస్తూ తమ ప్రాణాలను సైతం త్యాగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతటి మహోన్నతమైన వ్యవసాయ రంగం పట్ల, రైతాంగం పట్ల ప్రభుత్వాలు ఏమాత్రం కనికరం లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. అన్నం పెట్టే రైతన్నకు దండం పెట్టాల్సిన పాలకులు వారి వ్యక్తిగత స్వార్థం, స్వలాభం కోసం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకుండా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ వ్యవసాయ రంగం నుండి అన్నదాతను దూరం చేసేందుకు కుట్ర చేస్తున్నారని విమర్శించారు. రైతాంగ సమస్యలను విస్మరించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంపదను కార్పొరేషన్ శక్తులకు కట్టబెడుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న పాలకుల కుట్రలను తిప్పికొట్టేందుకు రైతాంగంతో పాటు అన్ని వర్గాల ప్రజానీకం ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొండ పట్టణంలో జరిగే అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ మహాసభలు పాలక ప్రభుత్వాల కుట్రలను తిప్పికొట్టేందుకు అవసరమైన ఉద్యమ కార్యచరణను రూపొందించ బోతున్నాయన్నారు. సుదీర్ఘకాలం తర్వాత జరిగే ఏఐకేఎస్ జాతీయ మహాసభల నిర్వహణకు నల్లగొండ పట్టణం వేదిక కాబోతుందని, 15న లక్షలాదిమందితో జరిగే గొప్ప భారీ బహిరంగ సభతో ఎరుపుమయం కాబోతుందన్నారు. వేలాదిమంది రైతాంగం, కార్యకర్తలతో భారీ రెడ్ షర్ట్ కవాతు, ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించే అనేక కళా ప్రదర్శనలతో నల్లగొండ పట్టణం మారుమోగుతుందన్నారు. ఈ మహాసభలకు ఏఐకేఎస్ జాతీయ నాయకులతోపాటు దేశవ్యాప్తంగా ఉన్న 2000 మంది వ్యవసాయ రంగం పట్ల అత్యంత అనుభవం కలిగిన సుశిక్షితులైన రైతు ప్రతినిధులు మహాసభలకు హాజరవుతున్నారన్నారు. మహాసభలలో దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు, పంటల గిట్టుబాటు ధరలు, వ్యవసాయ చట్టాలు వంటి అనేక సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యచరణను రూపొందిస్తారన్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ చారిత్రక మహాసభలలో రైతాంగం, వ్యవసాయ కూలీలు, కార్మికులు మహిళలు, యువత అన్ని వర్గాల ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చింతకాని మండలం పాతర్లపాడులో గత ఏడాది క్రితం హత్యకు గురైన సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నేత సామినేని రామారావు హత్య కేసులో అసలైన హంతకులు దోషులను పట్టుకోకుండా హత్యతో ఎటువంటి సంబంధం లేని అనుమానితుల పేరుతో ఖమ్మం రూరల్ మండలానికి చెందిన నలుగురు వ్యక్తులను ఖమ్మం సీపీ సునీల్ దత్ గత గురువారం అరెస్టు చేసి కట్టు కథలు చెప్పడాన్ని నిరసిస్తూ మండలంలోని అనాసాగరం, మోటాపురం గ్రామాలలో సిపి సునీల్ దత్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఏడాది క్రితం జరిగిన హత్యకు సంబంధించిన నిజమైన హంతకులను గుర్తించలేని పోలీస్ అధికారులు, అసమర్ధ మంత్రులు కావాలనే హంతకులను కాపాడేందుకే హత్యతో ఎటువంటి సంబంధం లేని తెల్లారుపల్లికి చెందిన నలుగురిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సామినేని రామారావును హత్య చేసిన హంతకులను గుర్తించడంలో సంబంధిత పోలీసు అధికారులు, మంత్రులు ఇకనైనా వారి కట్టు కథలను కట్టిపెట్టాలని, నిజమైన హంతకులను గుర్తించే పనిలో నిమగ్నం కావాలని లేనియెడల వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఏటుకూరి రామారావు, తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఇంటూరి అశోక్, రచ్చ నరసింహారావు, నాయకులు భూక్య కృష్ణ, పగిడికత్తుల నాగేశ్వరరావు, బెల్లం లక్ష్మి, మారుతి కొండలరావు, డేగల వెంకటేశ్వరరావు, బలుసు ప్రమీల, ఎడ్ల తిరుపతిరావు, మందడపు మురళీకృష్ణ, అనాసాగరం మోటాపురం గ్రామ సర్పంచులు బొడ్డు రాంబాబు, ఏలూరి రామారావు, బొడ్డు మధు, రాసాల నవీన్, పెద్దిరాజు నరసయ్య దుగ్గి నరసింహారావు పెదపాక మల్లేశ్వరరావు, కె.వి చారి, యలమద్ది లెనిన్, కూరపాటి ప్రసాద్, చింతలపాటి భాస్కర్, గాదె వెంకటేశ్వర్లు, కాల్వ కోటేశ్వరరావు, ఎస్.కె మహిమూద్, దండ సత్యనారాయణ, దండా సైదారావు, తదితరులు పాల్గొన్నారు.

అమెరికన్ల ఉద్యోగాలు విదేశీయులకు ఇస్తే ఊరుకోం.. కంపెనీలకు వాన్స్ వార్నింగ్

వాషింగ్టన్ విదేశీ కార్మికుల నియామకంలో వీసా మోసాలపై చర్యలు తీసుకుంటామన్న వాన్స్అమెరికన్లను తొలగించి విదేశీయులను నియమించే కంపెనీలను లక్ష్యంగా చేసుకున్నామని వెల్లడితయారీ రంగంలో 670 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చినట్లు ప్రకటనఓడరేవులు, చమురు శుద్ధి కేంద్రాలు, కర్మాగారాల విస్తరణతో స్థానికంగా ఉద్యోగాలు పెరుగుతాయని ఆశాభావంయువతకు ఇళ్లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టామని వెల్లడిఅమెరికన్ల ఉద్యోగాలను విదేశీ కార్మికులకు కట్టబెట్టే కంపెనీలపై చర్యలు తీసుకుంటామని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ స్పష్టం చేశారు. వీసా మోసాలకు పాల్పడే సంస్థలు, అమెరికా ఉద్యోగులను తొలగించి వారి స్థానంలో విదేశీ కార్మికులను నియమించే కంపెనీల యాజమాన్యాలే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని వెల్లడించారు. టెక్సాస్‌లోని వెదర్‌ఫోర్డ్‌లో ఎన్నికల ప్రచార సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ సార్వభౌమాధికారం అంటే అమెరికా పౌరుల ప్రయోజనాలను కాపాడటమేనని వాన్స్ అన్నారు. అమెరికా ఉద్యోగులను తొలగించి, వారి స్థానంలో విదేశీ కార్మికులను నియమించే సంస్థలపై చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అయితే ఏయే కంపెనీలపై దర్యాప్తు జరుగుతోంది? ఏ వీసా కేటగిరీకి సంబంధించి అక్రమాలు జరిగాయి? అనే వివరాలను ఆయన వెల్లడించలేదు. అమెరికా కార్మికులకు మేలు చేసేలా వాణిజ్య విధానాలను రూపొందిస్తున్నామని వాన్స్ చెప్పారు. దేశంలో కొత్తగా 670 బిలియన్ డాలర్ల తయారీ రంగ పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. ఓడరేవులు, చమురు శుద్ధి కేంద్రాలు, కర్మాగారాల విస్తరణతో స్థానికంగా ఉద్యోగాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ అభివృద్ధిలో టెక్సాస్ కీలక పాత్ర పోషిస్తోందని



అన్నారు. యువత సొంత ఇల్లు కొనుగోలు చేయగలిగేలా చర్యలు తీసుకుంటున్నామని వాన్స్ తెలిపారు. వాల్‌స్ట్రీట్ సంస్థలు, విదేశీ పెట్టుబడిదారులు ఇళ్ల కొనుగోళ్లపై చూపే ప్రభావాన్ని తగ్గించే ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. టిప్స్ ద్వారా వచ్చే ఆదాయం, అదనపు పని గంటల వేతనాలు, సీనియర్లకు పన్ను ఉపశమనం కల్పించే చర్యలను ప్రస్తావించారు. చిన్నపిల్లలున్న కుటుంబాలకు ప్రయోజనాలు పెంచడంపైనా మాట్లాడారు. యువత సొంత ఇళ్లు కొనుక్కొని, కుటుంబాలను ఏర్పరచుకుని, స్థిరమైన ఉద్యోగాలతో జీవించే పరిస్థితులు రావాలని వాన్స్ ఆకాంక్షించారు. తన చిన్ననాటి అనుభవాలను గుర్తుచేసుకుంటూ.. మందులు కొనాలా? ఆహారం కొనాలా? అని ఆలోచించాల్సిన పరిస్థితులు తన కుటుంబంలో ఉండేవని చెప్పారు. సామాన్య కుటుంబాల జీవన వ్యయాన్ని తగ్గించడం ప్రభుత్వ బాధ్యతగా అభివర్ణించారు. కెన్ పాక్స్‌టన్ అమెరికా సెనేట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వాన్స్ ఈ సభలో పాల్గొన్నారు. ఉద్యోగాలు, సరిహద్దు భద్రత, ఇంధన ఉత్పత్తి, జీవన వ్యయాల తగ్గింపును ప్రస్తావిస్తూ రిపబ్లికన్ అభ్యర్థులకు మద్దతివ్వాలని ఓటర్లను కోరారు.

రాయదుర్గం, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో వన్ వే

హైదరాబాద్ : హైదరాబాద్ ఐటీ కారిడార్‌తో పాటు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో నిత్యం వేలాది మంది టెక్కీలను, వాహనదారులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ యంత్రాంగం భారీ కార్యాచరణను సిద్ధం చేసింది. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే రెండు ప్రధాన జంక్షన్లలో త్వరలోనే వన్ వే విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. ఈ ప్రాంతాల్లో సమగ్ర ట్రాఫిక్ అధ్యయనం నిర్వహించిన అధికారులు, వన్ వే విధానం అమలు సాధ్యాసాధ్యాలను పూర్తిస్థాయిలో పరిశీలించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గతంలో కేబీఆర్ పార్క్ వద్ద అమలు చేసిన వన్ వే వల్ల దాదాపు 6 కిలోమీటర్ల మేర అదనపు ప్రయాణం చేయాల్సి రాగా, ఇక్కడ మాత్రం వాహనదారులకు కేవలం 2 కిలోమీటర్ల మేర మాత్రమే అదనపు ప్రయాణ భారం పడనుంది.ఈ కొత్త ట్రాఫిక్ నిబంధనల వల్ల ఐటీ కారిడార్‌లో కనీసం 40 శాతం మేర ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. దశలవారీగా చేపట్టనున్న ఈ ప్రణాళికలో భాగంగా.. తొలుత వారం, రెండు వారాల వ్యవధిలోనే రాయదుర్గం జంక్షన్ పరిసరాల్లో వన్ వే విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నారు. ఆ తర్వాత పరిస్థితిని సమీక్షించి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని మరో కీలక జంక్షన్‌లోనూ దీనిని విస్తరిస్తారు. ఈ మార్పుల వల్ల ఉద్యోగులకు, సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం



కలగకుండా చూసేందుకు సమీపంలోని కార్పొరేట్ కంపెనీలు, వాణిజ్య సంస్థలు, మాల్స్, విద్యాసంస్థల యాజమాన్యాలకు ముందస్తు సమాచారం అందించి వారిని సమాయత్తం చేస్తున్నారు.మరోవైపు, పీక్ అవర్లలో ప్రయాణ సమయాన్ని భారీగా తగ్గించేందుకు ఆర్టీసీతో చేతులు కలిపిన సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు.. వినూత్నంగా కాంట్రా ఫ్లో ప్రత్యేక బస్సు సర్వీసులను ప్రవేశపెట్టనున్నారు. తీవ్ర రద్దీ ఉండే జేఎన్‌టీయూ, హఫీజ్‌పేట్, రాయదుర్గం జంక్షన్లను గుర్తించి, జేఎన్‌టీయూ నుంచి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు అలాగే తిరుగు ప్రయాణంలో ఈ బస్సులను నడపనున్నారు. వన్ వే అమలయ్యే రూట్లలో క్లాక్‌వైజ్ , యాంటీ క్లాక్‌వైజ్ దిశల్లో ఎలాంటి మధ్యంతర హాల్ట్‌లు చేయనున్నారు.

సమాజానికి మంచి చేయడమే నిజమైన దైవ విశ్వాసం.

- షేక్ అబ్దుల్ బాసిత్. జమాతే ఇస్లామీ హింద్ సభ్యులు.



కొత్తగూడెం అక్టోబర్ 30 మీ వార్త ఆర్ సి: విశ్వ మానవాళి యావత్తు దేవుని కుటుంబం. అల్లాహ్ ను విశ్వసించే వారు సాటి మానవులకు నష్టం , కష్టం కలిగించకుండా మంచి చేయాలి అని, జమాతే ఇస్లామీ హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. పవిత్ర శుక్రవారం సందర్భంగా కొత్తగూడెం కార్పొరేషన్ లోని మెదర్ బస్తిలో కాలం మస్జిద్ ఎ వహీద్ లో జరిగిన ప్రత్యేక సమావేశం లో ఆయన మాట్లాడుతూ.. మానవులందరూ ఒకే సృష్టి కర్త దాసులని, సాటి మానవులకు సేవ చేయడమే నిజమైన ఆరాధన అని అన్నారు. ఇస్లాం మౌలిక విశ్వాసాలైన నమాజ్, రోజా, హజ్,జకాత్ మంచి మానవతా విలువల శిక్షణ గరుపుతాయని, అల్లాహ్ ను విశ్వసించిన వారు మోసం, దగా, సమాజానికి నష్టం వాటిల్లే పనులకు దూరంగా ఉండాలి అని అన్నారు. జీవితం క్షణ భంగురమైనదని, ఏ నిమిషంలో ముగిసి పోతుందో తెలియదు. అందుకే సదా మంచి పనులు చేస్తూ, జీవించాలని కోరారు. దైవాన్ని నమ్మడం అంటే సహనం, దాతృత్వం, నైతికోన్నత అన్న ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలను తు.చా తప్పకుండా పాటించాలి అని అన్నారు. కల్తీ, మద్యం,జూదం, అబద్ధాలు చెప్పడం, లంచ ఇవ్వడం, తీసుకోవడం మానవతా విలువలు లేకుండా వ్యవహరించే వారు విశ్వాసులు కాదని ప్రవక్త ముహమ్మద్ బోధించారు.
ఈ జీవితం ఒక పరీక్ష. ఇక్కడ లభించిన ప్రతి వారానికి సమాధానం చెప్పుకోవాలి. ధనం, జ్ఞానం, అధికారాన్ని చూసుకుని విర్రవీగే వారిని చివరికి వినాశం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మసీదు ఇమాం మజహర్, జమాతే ఇస్లామీ హింద్ పట్టణం అధ్యక్షుడు షారుఖ్ యజ్దాని, జబ్బార్ సాబ్, ముక్తార్, షరీఫ్ బాయ్, నయీం ఖురైషీ, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనిధి, సిఐఎఫ్ రికవరీలపై రీజినల్ మేనేజర్, ఏపీఎం సమీక్ష

కామేపల్లి, అక్టోబర్ 30 మీ వార్త ప్రతినిధి :



కామేపల్లి అజంతా మండల మహిళా సమాఖ్యలో శ్రీనిధి రికవరీలు,సీఐఎఫ్ రికవరీల పై శుక్రవారం సమీక్ష సమావే శం నిర్వహించారు.శ్రీనిధి రీజినల్ మేనేజర్ ఆర్. రవీందర్ నాయక్, సెర్ప్ ఏపీఎం ఎం. వెంకటరామారావు ఆధ్వర్యంలో శ్రీనిధి ఎంపీ రికవరీలు, సీఐఎఫ్ రికవరీలు,క్రెడిట్ అంశాలపై సీసీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సీసీలకు పలు సూచనలు చేశారు. శ్రీనిధి రుణాల రికవరీలను వేగవంతం చేయాలని, సీఐఎఫ్ రుణాల రికవరీలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.పెండింగ్‌లో ఉన్న రుణ బకాయిలను త్వరిత గతిన వసూలు చేయాలని అన్నారు.క్రెడిట్ లింకేజీ, రుణాల వినియోగంపై సమీక్ష నిర్వహించాలని, ప్రతి గ్రామ సమాఖ్య పరిధిలో రికవరీల వివో ఏలు సీసీలు నిరంతరం పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని వారు కోరారు.

ముచ్చర్ల లో పారిశుద్ధ్య పనులు

- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

- సర్పంచ్ లూసీ, కార్యదర్శి అనురాధ

కామేపల్లి, అక్టోబర్ 30 మీ వార్త ప్రతినిధి :



కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో శుక్రవారం పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. సర్పంచ్ జాటోత్ జాయ్ లూ సీ, పంచాయతీ కార్యదర్శి పి.అనురాధ ఆధ్వర్యంలో సిబ్బంది సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా పారిశుద్ధ్య పనులు నిర్వ హించారు.రహదారులకు ఇరువైపులా, నీటి గుంటల లో బ్లీచింగ్ చల్లారు.ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. మురికి నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ నీలాద్రీశ్వర స్వామి దేవస్థానం.

పెనుబల్లి మండలం, ఖమ్మం జిల్లా.
ఓం నమః శివాయ. టెండర్ కం బహిరంగ వేలం ప్రకటన.
కార్తీక మాసం సందర్భంగా వివిధ వ్యాపార హక్కులకు బహిరంగ వేలం.
శ్రీ నీలాద్రీశ్వర స్వామి దేవస్థానం నందు పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని 10-11-2026 నుండి 08-12-2026 వరకు దేవస్థాన పరిధిలో వివిధ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించబడును.
ఈ సందర్భంగా క్రింద పేర్కొన్న హక్కులకు వేలంపాట నిర్వహించబడును.
వేలం నిర్వహించు హక్కుల వివరాలు:
1. లడ్డు, పులిహోర విక్రయించుకునే హక్కు.
2. కొబ్బరికాయలు, పూజా ద్రవ్యాలు విక్రయించుకునే హక్కు.
3. కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు.
4. సైకిల్ స్టాండ్ నిర్వహణ హక్కు.
5. కూల్‌డ్రింక్స్ విక్రయించుకునే హక్కు.
6. తలనీలాలు పోగు చేసుకునే హక్కు.



వేలంపాట వివరాలు
తేదీ: 03-11-2026 (మంగళవారం)
సమయం: ఉదయం 11:00 గంటలకు
వేదిక: శ్రీ నీలాద్రీశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణం, పెనుబల్లి మండలం, ఖమ్మం జిల్లా.
ముఖ్య గమనిక.
పై హక్కులకు సంబంధించిన టెండర్ కం బహిరంగ వేలంపాటలో పాల్గొనదలచిన ఆసక్తిగల వ్యాపారులు, వ్యక్తులు నిర్ణీత డిపాజిట్ మొత్తాన్ని చెల్లించి వేలంపాటలో పాల్గొనవలసిందిగా కోరడమైనది. వేలంపాటకు సంబంధించిన పూర్తి వివరాలు, నియమ నిబంధనలు మరియు డిపాజిట్ వివరాల కోసం దేవస్థాన కార్యాలయాన్ని సంప్రదించగలరు. భక్తులు, వ్యాపారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా దేవస్థానం తరపున కోరడమైనది. సదా స్వామివారి సేవలో... కార్యనిర్వహణాధికారి శ్రీ నీలాద్రీశ్వర స్వామి దేవస్థానం పెనుబల్లి మండలం, ఖమ్మం జిల్లా.

బిజినెస్

మార్కెట్లో జోరుగా బియ్యం ధరలు



ప్రపంచ ఆహార ధాన్యాల మార్కెట్లో బియ్యం ధరలు ఊపందుకున్నాయి. అంతర్జాతీయంగా డిమాండ్ పెరుగుతుండటం, సరఫరాలో నెలకొన్న అనిశ్చితి వల్ల ప్రపంచ మార్కెట్లో బియ్యం ధరలు హెచ్చవుతున్నాయి. ముఖ్యంగా ప్రపంచంలోనే అగ్రగామి బియ్యం ఎగుమతి దేశమైన భారత్‌లో ధరలు నిలకడగా కొనసాగుతుండగా, మరో ప్రధాన ఎగుమతిదారు వియత్నాంలో ధరలు గత రెండేళ్ల గరిష్ట స్థాయికి సమీపంలో ట్రేడవుతుండటం గమనార్హం.

ధరల పెరుగుదలకు కారణాలు

ఆసియా మార్కెట్లలో వరి సాగుపై వాతావరణ పరిస్థితుల ప్రభావం, రవాణా, లాజిస్టిక్స్ వ్యయాలు పెరగడం వంటి అంశాలు ధరలను ప్రభావితం చేస్తున్నాయి. ముఖ్యంగా ఫిలిప్పీన్స్, ఆఫ్రికా దేశాలు, పశ్చిమాసియా నుంచి బియ్యానికి దిగుమతి డిమాండ్ స్థిరంగా కొనసాగుతోంది. దీనికి తోడు దేశీయంగా ఖరీఫ్ సీజన్ వరి సాగు విస్తీర్ణం, వర్షపాత సరళిలో చోటుచేసుకున్న మార్పుల కారణంగా దిగుబడి అంచనాలపై ఆందోళనలు నెలకొన్నాయి. దాంతో భారతీయ మార్కెట్లోనూ ధరలు పెరుగుతున్నాయి.

భారత మార్కెట్, ఎగుమతుల తీరు

ప్రపంచ మార్కెట్లో భారతదేశం తన పోటీతత్వాన్ని కాపాడుకుంటూనే నాణ్యమైన బాస్మతీయేతర, బాస్మతి బియ్యం ఎగుమతులను కొనసాగిస్తోంది. కొత్త పంట మార్కెట్లోకి వస్తున్నప్పటికీ దేశీయంగా మిల్లులు, ఎగుమతిదారుల మధ్య డిమాండ్ కారణంగా ధరలు మెరుగ్గా ఉన్నాయి. ముఖ్యంగా నాణ్యమైన బియ్యంకు అంతర్జాతీయంగా డిమాండ్ నెలకొనడంతో భారతీయ ఎగుమతిదారులు సానుకూల ధోరణిని కనబరుస్తున్నారు.

వియత్నాంలో సరికొత్త గరిష్టాలు

మరోవైపు, వియత్నాం ఎగుమతి మార్కెట్లోనూ ఇదే రకమైన ట్రెండ్ కనిపిస్తోంది. వియత్నాంకు చెందిన 5% బ్రోకెన్ (కఫా) బియ్యం ధరలు గరిష్ట స్థాయిని తాకుతూ గత రెండేళ్లలో ఎన్నడూ లేని ధర పలుకుతుంది. అక్కడి స్థానిక కరెన్సీ ఒత్తిళ్లు, ఎగుమతుల వేగం మందగించడం, అంతర్జాతీయ కొనుగోలుదారుల నుంచి డిమాండ్ పెరుగుతుండటంతో వియత్నాం రేట్లు పైకి కదిలాయి.

పండుగ సీజన్‌లో తగ్గిన ఫోన్లు, టీవీల అమ్మకాలు

దుకాణాల్లో పేరుకుపోయిన స్టాక్.. కంపెనీల కీలక నిర్ణయం !!



దసరా, దీపావళి వంటి పెద్ద పండుగల వేళ.. కొత్త మొబైల్ ఫోన్ కొనాలని, ఇంట్లో టీవీ మార్చుకోవాలని చాలామంది భావిస్తుంటారు. ఈ సమయంలో కంపెనీలు కూడా భారీ డిస్కౌంట్లు, ప్రత్యేక ఆఫర్లతో వినియోగదారులను ఆకర్షిస్తాయి. కానీ ఈసారి పరిస్థితి పూర్తిగా భిన్నంగా కనిపిస్తోంది. పండగల సీజన్‌లోనూ స్మార్ట్‌ఫోన్లు, టీవీల అమ్మకాలు ఆశించిన స్థాయిలో జరగలేదు. దీంతో తయారీ సంస్థలు కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నాయి. రానున్న రెండు మూడు నెలల్లో ఉత్పత్తిని ఎప్పటితో పోలిస్తే 20 శాతం వరకు తగ్గించాలని భావిస్తున్నాయి. మరోవైపు మార్కెట్లో అమ్ముడుపోని స్టాక్ పేరుకుపోవడం కంపెనీలకు కొత్త సవాలుగా మారింది.

20 శాతం వరకు తగ్గనున్న ఉత్పత్తి!

ఎకనామిక్ టైమ్స్ నివేదిక ప్రకారం.. మొబైల్ ఫోన్లు, టీవీల తయారీ సంస్థలు వచ్చే రెండు మూడు నెలల్లో ఉత్పత్తిని ప్రణాళికాబద్ధమైన స్థాయితో పోలిస్తే 20 శాతం వరకు తగ్గించే అవకాశం ఉంది. ఈ పండగ సీజన్‌లో గత ఏడాదితో పోలిస్తే యూనిట్ల వారీగా అమ్మకాలు దాదాపు 25 శాతం పడిపోయినట్లు పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. సాధారణంగా పండగల సమయంలో డిమాండ్ భారీగా ఉంటుందనే అంచనాతో కంపెనీలు ముందుగానే పెద్ద మొత్తంలో ఉత్పత్తులను తయారు చేస్తాయి. రిటైల్ దుకాణాలు, ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్‌ఫామ్‌లకు సరిపడా స్టాక్ పంపిస్తాయి. కానీ ఈసారి వినియోగదారుల నుంచి ఆశించిన స్పందన రాకపోవడంతో ఇప్పటికే ఉన్న ఉత్పత్తులే అమ్ముడుపోకుండా మిగిలిపోయాయి. దీంతో కొత్తగా తయారు చేసే ఉత్పత్తుల సంఖ్యను తగ్గించి, పాత స్టాక్‌ను విక్రయించడంపై కంపెనీలు దృష్టి పెట్టనున్నాయి.

పండగల సీజన్‌లో 25 శాతం తగ్గిన అమ్మకాలు

మొబైల్ ఫోన్లు, టీవీల వ్యాపారానికి ఓనం నుంచి దీపావళి వరకు ఉండే సమయం చాలా కీలకం. ఏడాది మొత్తం అమ్మకాల్లో ఈ పండగల సీజన్ వాటా సుమారు 30 శాతంగా ఉంటుందని పరిశ్రమ అంచనా. అలాంటి కీలక సమయంలోనే ఈసారి అమ్మకాలు దాదాపు 25 శాతం తగ్గడం తయారీ సంస్థలను ఆందోళనకు గురిచేస్తోంది.

ఇదే సమయంలో 2026 జనవరి నుంచి సెప్టెంబర్ మధ్య కూడా స్మార్ట్‌ఫోన్లు, టీవీల యూనిట్ అమ్మకాలు గతేడాదితో పోలిస్తే 10 శాతానికి పైగా తగ్గినట్లు నివేదిక పేర్కొంది. పండగల సీజన్‌లో అమ్మకాలు పెరిగి ఈ నష్టాన్ని భర్తీ చేస్తాయని కంపెనీలు ఆశించాయి. కానీ డిమాండ్ పుంజుకోకపోవడంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది.

కస్టమర్లలో ఎందుకు ఆసక్తి తగ్గిపోతుంది?

అమ్మకాలు తగ్గడానికి ప్రధాన కారణాల్లో వినియోగదారుల కొనుగోలు ఆసక్తి మందగించడం ఒకటి. దీనికి తోడు మెమరీ చిప్‌ల ధరలు పెరగడం కూడా ప్రభావం చూపుతోంది. చిప్‌ల ధరల పెరుగుదలతో తయారీ వ్యయాలు అధికమవుతున్నాయి. ఫలితంగా కొన్ని మొబైల్ ఫోన్లు, టీవీల ధరలు కూడా పెరిగే పరిస్థితి ఏర్పడుతోంది. ఇప్పటికే నిత్యావసరాలు, ఇతర ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వినియోగదారులు కొత్త ఫోన్ లేదా టీవీ కొనుగోలును వాయిదా వేస్తున్నారు. దీంతో మార్కెట్లో డిమాండ్ తగ్గి, రిటైలర్లు, డిస్ట్రిబ్యూటర్ల వద్ద అమ్ముడుపోని ఉత్పత్తుల నిల్వలు పెరుగుతున్నాయి.

ఇక ఫోన్లు, టీవీల ధరలు తగ్గుతాయా?

ఉత్పత్తిని తగ్గిస్తున్నాయనే కారణంతో వెంటనే మొబైల్ ఫోన్లు, టీవీల ధరలు పెరుగుతాయని లేదా తగ్గుతాయని చెప్పలేం. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న స్టాక్, వినియోగదారుల నుంచి వచ్చే డిమాండ్, కంపెనీల ధరల విధానంపై ఇది ఆధారపడి ఉంటుందని మార్కెట్ విశ్లేషకులు అంటున్నారు. అమ్మకాలు ఇలాగే మందకొడిగా కొనసాగితే పాత స్టాక్‌ను విక్రయించేందుకు కంపెనీలు, రిటైలర్లు ప్రత్యేక ఆఫర్లు, డిస్కౌంట్లు ప్రకటించే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.

బాస్ సర్‌ప్రైజ్.. ఉద్యోగికి రూ.4 కోట్ల కారు గిఫ్ట్!

ఉద్యోగంలో మంచి పనితీరును కనపరిస్తే.. బాస్ నుంచి ప్రశంసలు లభిస్తాయి, ఇంకా బాగా పనిచేస్తే ప్రమోషన్లు, బోనస్‌లు వస్తాయి. కానీ ఒక ఉద్యోగి తన పనితీరుతో ఏకంగా రూ.కోట్ల విలువైన కారును గిఫ్ట్‌గా అందుకుంటే మాత్రం అది నిజంగా ప్రత్యేకమనే చెప్పాలి. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట్లో వైరల్ అవుతోంది. దుబాయ్‌కు చెందిన రిచ్‌కీ ప్రాపర్టీస్ కంపెనీ వ్యవస్థాపకుడు, సీఈఓ దబన్ ఓత్మాన్ తమ ఉద్యోగికి ఈ సర్‌ప్రైజ్ గిఫ్ట్ ఇచ్చారు. సంస్థలో రియల్ ఎస్టేట్ ఏజెంట్‌గా పనిచేస్తున్న నటాలియా చావెజ్‌కు ఖరీదైన కారును గిఫ్ట్‌గా అందించారు. దీనికి కారణం ఆమె సాధించిన అసాధారణ విజయం. గత రెండేళ్లలో నటాలియా ఏకంగా 500 మిలియన్ డాలర్లకు పైగా విలువైన రియల్ ఎస్టేట్ డీల్స్‌ను పూర్తి చేశారు. కంపెనీ మూడో వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో ఈ గిఫ్ట్ అందించారు. ఈ వేడుకలో నటాలియాను 2026 సంవత్సరానికి గాను టాప్ పెర్ఫార్మర్‌గా ప్రకటించారు. దీంతో ఆమె వేదికపైకి వెళ్లి సీఈఓ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఇక అవార్డు తీసుకున్న తర్వాత తిరిగి తన సీటుకు వెళ్లబోతుండగా సీఈఓ ఆమెను ఆపారు. ఇంకా కార్యక్రమం పూర్తికాలేదని, మరో సర్‌ప్రైజ్ ఉందంటూ.. అందరిలో ఆసక్తి పెంచారు. ఆ తర్వాత కౌంట్‌డౌన్ ప్రారంభించి, రిబ్బన్ కటింగ్ ద్వారా కొత్త నీలిరంగు లంబోర్గిని ఉరుస్ కారును ఆమెకు చూపించారు. అంతే.. ఒక్కసారిగా నటాలియా ఆనందంలో మునిగిపోయారు. కేవలం అవార్డు మాత్రమే వస్తుందని భావించిన ఆమెకు ఇంత ఖరీదైన కారు గిఫ్ట్‌గా రావడంతో ఆశ్చర్యపోయారు. లంబోర్గిని ఉరుస్ కారు ధర విషయానికి వస్తే.. దుబాయ్ మార్కెట్లో దీని ధర సుమారు 9 లక్షల నుంచి 15.5 లక్షల ఖూజు దిర్హామ్‌ల మధ్య ఉంటుంది. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.2.3 కోట్ల నుంచి రూ.4 కోట్ల వరకు ఉంటుంది. లంబోర్గిని ఉరుస్‌లో 4.0 లీటర్ ట్విన్ టర్బో ఎ8 పెట్రోల్ ఇంజిన్ ఉంటుంది. ఇది 6000 తీజూఎ వద్ద 657 ఎక్టజూ పవర్, 2,300 తీఎజూ వద్ద 850 చీఎ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. 8-స్పీడ్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్‌తో లభించే ఈ కారు ఆల్ వీల్ డ్రైవ్ సిస్టమ్ పొందుతుంది. కేవలం 3.5 సెకన్లలోనే 0 నుంచి 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోగలదు. దీని టాప్ స్పీడ్ గంటకు 306 కిలోమీటర్లు.



'న్యూజిలాండ్ టూర్‌లో మా లక్ష్యం అదే'..

కోచ్ గంభీర్ ప్లాన్స్‌ను బయటపెట్టిన వరుణ్

న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్ భారత్ 3-0తో కైవసం

మిగిలిన రెండు మ్యాచ్‌ల్లోనూ గెలవడమే లక్ష్యమన్న వరుణ్

గంభీర్ సూచనలను వెల్లడించిన వరుణ్

భారత బ్యాటర్లపై స్పిన్నర్ ప్రశంసలు

తన ఫిట్‌నెస్ మెరుగైందన్న వరుణ్



న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌ను ఇప్పటికే 3-0తో కైవసం చేసుకున్నా.. మిగిలిన రెండు మ్యాచ్‌ల్లోనూ గెలవడమే తమ లక్ష్యమని భారత స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి స్పష్టం చేశాడు. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ప్రతి మ్యాచ్‌నూ గెలవాలని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తమకు సూచించారని తెలిపాడు. సిరీస్ గెలిచేశామనే ధీమాతో కాకుండా, మిగిలిన రెండు మ్యాచ్‌లను కూడా కీలకంగా తీసుకుంటామని చెప్పాడు. ఆక్లాండ్‌లోని ఈడెన్ పార్క్ వేదికగా శుక్రవారం నాలుగో టీ20కి ముందు వరుణ్ మాట్లాడాడు. "ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ప్రతి మ్యాచ్‌లోనూ గెలవాలని గంభీర్ మొదటే చెప్పారు. అదే మా లక్ష్యం. మిగిలిన రెండు మ్యాచ్‌లను రెండు మ్యాచ్‌ల సిరీస్‌గా భావిస్తున్నాం. ఆ రెండింటిలోనూ గెలవాలి" అని పేర్కొన్నాడు.

వెల్లింగ్టన్‌లో జరిగిన మూడో టీ20లో భారత్ 199 పరుగుల లక్ష్యాన్ని కేవలం 13.2 ఓవర్లలోనే ఛేదించింది. భారత బ్యాటర్ల దూకుడును వరుణ్ ప్రశంసించాడు. అంతకుమించిన ప్రదర్శన చేయడం కష్టమేనని, అయితే మరోసారి అదే తరహా ఆటను చూడాలని ఆశిస్తున్నట్లు చెప్పాడు. చిన్న మైదానాలు, ఇలాంటి పిచ్‌లపై ఆడటానికి భారత బ్యాటర్లు అలవాటు పడటం జట్టుకు కలిసొచ్చిందని అభిప్రాయపడ్డాడు. ఇటీవల గాయంతో ఇబ్బందిపడిన వరుణ్ ప్రస్తుతం తాను మెరుగైన స్థితిలో ఉన్నట్లు తెలిపాడు. సెప్టెంబర్‌లో ఆఫ్ఘనిస్థాన్‌తో టీ20 సిరీస్ సందర్భంగా పక్కటెముకల పక్కన కండరాల గాయానికి గురైన అతడు.. ఆసియా క్రీడలతో పాటు జపాన్‌తో జరిగిన ఏకైక టీ20కి దూరమయ్యాడు. న్యూజిలాండ్‌తో సిరీస్‌కు ఎంపికైనా ఇప్పటివరకు ఒక్క మ్యాచ్‌లోనూ ఆడలేదు. "ఇప్పుడు చాలా మెరుగ్గా ఉన్నా. ఆడేందుకు సిద్ధంగా ఉన్నా" అని తన ఫిట్‌నెస్‌పై స్పష్టత ఇచ్చాడు. భారత జట్టులో పెరుగుతున్న పోటీ గురించి కూడా వరుణ్ స్పందించాడు. దేశంలో ప్రతిభావంతులైన ఆటగాళ్లు ఎక్కువగా ఉన్నందున జట్టులో చోటు కోసం నిరంతరం శ్రమించాల్సిందేనని చెప్పాడు. ఇంటికి వెళ్లిన తర్వాత కూడా విశ్రాంతికే పరిమితం కాకుండా, తనను తాను మెరుగుపరుచుకుంటూ మంచి ప్రదర్శన ఇచ్చేందుకు ప్రయత్నించాలని తెలిపాడు.

ముంబై ఇండియన్స్‌లో భారీ మార్పులు.. బ్యాటింగ్ కోచ్‌గా రాబిన్ ఊతప్ప!

ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు ఐదుసార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్ తమ కోచింగ్ సిబ్బందిలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. భారత మాజీ స్టార్ క్రికెటర్ రాబిన్ ఊతప్పను తమ కొత్త బ్యాటింగ్ కోచ్‌గా నియమించినట్లు ప్రకటించింది. ఇప్పటివరకు బ్యాటింగ్ కోచ్‌గా ఉన్న కీరన్ పొలార్డ్‌కు హెడ్ కోచ్‌గా ప్రమోషన్ లభించడంతో, ఆ స్థానంలోకి ఊతప్పను తీసుకువచ్చింది. గత ఐపీఎల్ 2026 సీజన్‌లో 14 మ్యాచ్‌లలో కేవలం 4 విజయాలు సాధించి తొమ్మిదో స్థానంలో నిలిచిన నేపథ్యంలో ముంబై యాజమాన్యం ఈ ప్రక్షాళన చర్యలు చేపట్టింది. కొన్ని రోజుల క్రితమే శ్రీలంక దిగ్గజం మహేల జయవర్ధనే స్థానంలో కీరన్ పొలార్డ్‌ను హెడ్ కోచ్‌గా నియమించిన ముంబై, ఇప్పుడు పూర్తిస్థాయిలో కొత్త బృందాన్ని సిద్ధం చేసింది. రాబిన్ ఊతప్ప నియామకాన్ని సోషల్ మీడియాలో ప్రకటిస్తూ.. "ఆటపై అద్భుతమైన అవగాహన, యువ ఆటగాళ్లకు మార్గనిర్దేశం చేసే స్పష్టత ఉన్న రాబిన్‌కు తిరిగి స్వాగతం" అని ముంబై ఇండియన్స్ పేర్కొంది. ఊతప్ప 2008లో జరిగిన తొలి ఐపీఎల్ సీజన్‌లో ముంబై తరఫున ఆడటం విశేషం. ఈ మార్పుల్లో భాగంగా బౌలింగ్ కోచ్‌గా న్యూజిలాండ్ మాజీ పేసర్ మిచెల్ మెక్‌క్లెనగన్‌ను, ఫీల్డింగ్ కోచ్‌గా టి. దిలీప్‌ను, డెవలప్‌మెంట్ బౌలింగ్ కోచ్‌గా ధవళ్ కులకర్ణిని నియమించారు. దీంతో హెడ్ కోచ్ పొలార్డ్ నేతృత్వంలో కొత్త కోచింగ్ బృందం ఏర్పడింది. గురువారం నాడు బౌలింగ్ కోచ్‌లు లసిత్ మలింగ, పరాస్ మాంబ్రే, ఫీల్డింగ్ కోచ్ కార్ల్ హోప్‌కిన్‌సన్‌లు జట్టును వీడుతున్నట్లు ఫ్రాంచైజీ ప్రకటించిన సంగతి తెలిసిందే. 2007లో టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టులో సభ్యుడైన ఊతప్ప, తన ఐపీఎల్ కెరీర్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్ వంటి జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. 2014లో 660 పరుగులతో ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్నాడు. ఇక కొత్త బౌలింగ్ కోచ్ మెక్‌క్లెనగన్ 2015-2020 మధ్య ముంబై తరఫున ఆడి నాలుగుసార్లు టైటిల్ గెలవడంలో కీలకపాత్ర పోషించాడు. ఫీల్డింగ్ కోచ్ టి. దిలీప్ భారత జట్టుతో పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. 2024, 2026 టీ20 ప్రపంచకప్‌లు గెలిచిన భారత జట్టు కోచింగ్ బృందంలో ఆయన సభ్యుడిగా ఉన్నారు. మొత్తంమీద గత సీజన్‌లోని వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకుని, పాత ఆటగాళ్ల అనుభవాన్ని జోడించి, రాబోయే సీజన్‌లో బలంగా పుంజుకోవాలని ముంబై ఇండియన్స్ లక్ష్యంగా పెట్టుకుంది.



స్పోర్ట్స్

టీమిండియాకు బిగ్ షాక్..

న్యూజిలాండ్ సిరీస్‌కు స్టార్ పేసర్ ఔట్!



న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు ముందు టీమిండియాకు ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. తొడ కండరాల గాయం నుంచి ఇంకా పూర్తిగా కోలుకోకపోవడంతో అతడిని జట్టు నుంచి తప్పిస్తున్నట్లు బీసీసీఐ ప్రకటించింది. మ్యాచ్‌లు ఆడేందుకు అవసరమైన పూర్తి ఫిట్‌నెస్ సాధించడానికి మరికొంత సమయం పడుతుందని వెల్లడించింది. వెస్టిండీస్‌తో స్వదేశంలో జరిగిన వన్డే సిరీస్ సందర్భంగా ప్రసిద్ధ్ కృష్ణ తొడ కండరాలకు గాయమైంది. అప్పటి నుంచి అతడు కోలుకుంటున్నాడు. అయితే మ్యాచ్‌లు ఆడేందుకు అవసరమైన బౌలింగ్ భారాన్ని తట్టుకునే స్థాయికి ఇంకా చేరుకోలేదు. దీంతో న్యూజిలాండ్‌తో ఐదు వన్డేల సిరీస్‌లో అతడికి అవకాశం లేకుండా పోయింది.

భారత్-ఏ జట్టుతో మ్యాచ్ ప్రాక్టీస్

ప్రసిద్ధ్ కృష్ణ త్వరలోనే భారత్-ఏ జట్టుతో కలవనున్నాడు. న్యూజిలాండ్-ఏతో జరిగే చివరి నాలుగు రోజుల మ్యాచ్‌లో ఆడే అవకాశం ఉంది. అయితే ఇందుకోసం ముందుగా 'రిటర్న్ టు ప్లే' (ఆర్‌టీపీ) ఫిట్‌నెస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలి. ఈ మ్యాచ్ ద్వారా ప్రాక్టీస్ పొందడంతో పాటు టెస్టు సిరీస్‌కు సిద్ధమయ్యే అవకాశం ఉంటుంది.

సిరాజ్, నితీశ్ రెడ్డికి కొత్త బాధ్యతలు

మరో పేసర్ మహమ్మద్ సిరాజ్ అక్టోబర్ 31 నుంచి ప్రారంభమయ్యే రెండో నాలుగు రోజుల మ్యాచ్ కోసం భారత్-ఏ జట్టుతో చేరనున్నాడు. ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి మాత్రం నవంబర్ 4న జరిగే తొలి వన్డేలో భారత్ తరఫున ఆడతాడు. ఆ తర్వాత భారత్-ఏ జట్టుతో కలుస్తాడు. నవంబర్ 19 నుంచి ప్రారంభమయ్యే రెండు టెస్టుల సిరీస్‌కు ఆటగాళ్లను సిద్ధం చేయడంలో భాగంగా ఈ నిర్ణయాలు తీసుకున్నారు.